
పాఠకుల సేవలో మాకిది 15 సంవత్సరములు...
website : www.yagnopaveetham.co.in e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-
ఫిబ్రవరి 2019 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-

## రథసప్తమి నాడు స్నానం చేసేటపుడు పఠించే శ్లోకం



## రథసప్తమి శుభాకాంక్షలు

యద్యజ్జన్మ కృతం పాపం మయా సప్తసు జన్మసు
తన్మే రోగంచ శోకంచ సమస్తం హంతు సప్తమి

రథసప్తమి నాడు స్నానం చేసేటపుడు జిల్లేడు ఆకు, రేగు పండు తలమీద ఉంచుకుని ఈ శ్లోకం పఠిస్తే 7 జన్మల నుండి వెన్నంటి ఉన్న పాపాలు నశిస్తాయి




మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు




యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5
ఈ ప్రత్యేక సంచికలో సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు. ఈ జాబితాలో అన్ని వయసులవారు,
అన్ని శాఖలవారికి ఉపయోగపడును. ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.
ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మీరు రూ. 300/- M.O. / D.D. పంపిన
D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును. ఇతర గ్రామాలు మరియు
రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును
యజ్ఞోపవీతం వివాహ బంధం- 4 988 మంది వధూవరుల జాబితా రూ. 300/-
యజ్ఞోపవీతం వివాహ బంధం- 4 + 5 తీసుకునే వారికి కేవలం రూ. 500/-లు పంపిన
కొరియర్‌లో పంపగలరు. గ్రామీణ ప్రాంతాలవారు, ఇతర రాష్ట్రాలవారు రూ. 30/- అధికంగా పంపవలెను.
యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.
=150/-
సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం
(యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు,
రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.
వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966
మీకు సంపూర్ణ జాతకం కావాలా ?
అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది,
పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన
వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.
వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం- 523316,కు పంపండి.

S.B.I.Online A/C No:
నెం:**30186257961** For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No:
నెం:**36673070001720,**
I.F.S.Code: Sy.NB.00013667,

Paytm|tez(google) ద్వారా 9966250595కి పంపవచ్చు.
నెట్‌బ్యాంకింగ్/చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1. దేశభక్తి
2. హిందుత్వం
3. ఆస్తికత్వం
4. సదాచారాల సంరక్షణ
5. వేదాల పరిరక్షణ
6. శీలత

**ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.**


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.200

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును.

పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRAలో చేసి లేదా PAGE MAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.


మేనేజర్, యజ్ఞోపవీతం,
ప్రకటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004



# యజ్ఞోపవీతం





5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.


**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


Website : www.yagnopaveetham.com email : yagnopaveetham@gmail.com



**సంపుటి : 15 (9) ఫిబ్రవరి- 2019 సంచిక : 11**


పత్రిక అంటే. . . నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదిగా కాక, స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి. (15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది).

పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.


## విషయసూచిక


సంపాదకీయం : 5
మార్చి ముహూర్తాలు,
మార్చి నెల పండుగలు,సెలవులు : 6
రథసప్తమి గురించి. . .. : 7,8
ప్రణబ్‌కు 'భారత రత్న",సిరివెన్నెలకు "పద్మశ్రీ" : 9
అగ్రవర్ణాల పేదల రిజర్వేషన్లలో 5శాతం కాపులకు ఇవ్వాలనగం
చంద్రబాబు చేస్తున్న చారిత్రక తప్పిదం :10
ఫిబ్రవరి బడ్జెట్‌లోనైనా మిగతా సొమ్ము వచ్చేనా?
సొమ్మొకడిది,సోకొకడిది చందాన క్రెడిట్ సొసైటి : 11
కల్యాణమస్తు పథకం కంటితుడిపేనా? :12
త్రిబులెస్ సభలో ఎన్నెన్నో విన్యాసాలు : 13
విశాఖ స్వామీజీపై నోరుపారేసుకున్న మన యామినిచౌదరిశర్మ : 14
వార్తలు : 15
మన చైర్మన్‌లకు యం.యల్.సి.పదవులు కావాలట : 14
వార్తలు :15,
ఇదెక్క చోధ్యం చంద్రబాబు,వార్తలు :16,17
తిరుమలలో వసతికొరకు..వివరాలు : 18,19
గోవు ప్రాశస్త్యము-శ్రీమేరికపూడి సీతాపతిరావు :20,21
**ధారావాహికం:** ఉపనిష్కధలు- నారద-సనత్కుమారులు :22,23
**ధారావాహికం:** వ్యక్తిత్వ వికాసం-రాక్‌ఫెల్లర్ : 24
సాధన ఆవశ్యకత : 25
అక్షతలు అంటే. . . : 26
**ధారావాహికం:** ఆరోగ్య యజ్ఞం-మధుమేఘానికి బానిసలు కానక్కరలేదు : 27
**ధారావాహికం:** చిన్నారుల పేజి-విలీలలు-విష్ణుచిత్తుని అతిథిసేవ : 28
ఫిబ్రవరి నెల రాశిఫలాలు : 29,30
యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం :31నుండి 37 వరకు
వివాహ పరిచయ వేదికల సమాచారం : 38


**గమనిక: ఈ సంచికతోపాటు చందాదారులకు మహాశివరాత్రి చందా పుస్తకం పంపడమైనది.**


గమనిక: ఈ పత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి ప్రచురకర్తకు గానీ,సంపాదకునికి గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము -సంపాదకులు

# యజ్ఞ లేఖలు




జనవరి నెల యజ్ఞోపవీతం పత్రికలోని వ్యాసాలు, సంపాదకీయం తదితర అంశాలు మా ఇంటిల్లిపాదిని ఆనందింపచేసింది. మీకు ధన్యవాదాలు- యం.శ్రీహరి ప్రసాదరావు,నెల్లూరు.

మహాశయా! -ఇటీవల పత్రికలో వ్యాసాలు తగ్గించి,వార్తలు,వ్యాసాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆధ్యాత్మిక విషయాలను ఎక్కువగా ఇవ్వగలరు.-శ్రీమతి కె.పుష్పలత.గుంటూరు.

ఆర్యా! ఇటీవల ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌వార్తలు ఎక్కువగా మన పత్రికలో ఎక్కువగా వస్తున్నాయి. దానివల్ల మాకు కార్పొరేషన్‌లో జరిగే విషయాలు బోధపడు తున్నాయి. అయితే ఆయనలో ఏ మార్పు జరగక,రెట్టింపు అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్నట్లు తెలుస్తుంది. మీరు నిర్భయంగా ఆయనపై,కార్పొరేషన్‌పై ప్రచురిస్తున్న వ్యాసాలకు మా అభినందనలు.-జి.యల్.నరసింహశాస్త్రి,విజయనగరం.

పత్రికంటే ఇలాగ ఉండాలి అన్నరీతిలో నిర్భయంగా వాస్తవాలు తెలుపుతున్నందుకు సంపాదకులకు మా ప్రత్యేక ధన్యవాదాలు! -యం.యల్.ప్రమోద కుమార్,విశాఖపట్టణం

**గమనిక:** యజ్ఞోపవీతం పత్రికలోని వ్యాసాలు, సంపాదకీయం తదితర అంశాలపై మీరు నిర్మోహ మాటంగా అభిప్రాయలు తెలపండి,ప్రచురిస్తాం.-సంపాదకులు.

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924

శ్రీదోర్భాల కాశీనాధ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమర్రి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోప్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.

శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,నెల్లూరు,సెల్:9000744463

శ్రీఇసకపల్లి నాగరాజు,అద్దంకి,ప్రకాశం జిల్లా,సెల్:9700042625.

**గమనిక:** ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.

## యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే !

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వార్షిక చందాలు ఇక్కడ చెల్లించవచ్చు.

హైదరాబాద్‌లో - శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్ ,సెల్: 9963203924.

హైదరాబాద్‌లో - చందానగర్,హైదరాబాద్,సెల్: 7702221053.

తమిళనాడులో - పోరూరు,మద్రాసు,సెల్:9500039386.

నెల్లూరులో- శ్రీకామేశ్వరప్రసాద్-సెల్: 9492933026,8309768129.

ఒంగోలులో -ఖద్దర్‌రోడ్ సెల్:8886133123.

వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

### జనవరి నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు

విజయవాడ ప్రతినిధి శ్రీశర్మ-10వార్షిక చందాలు

అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం,త్రిపురాంతకం- 5 వార్షిక చందాలు.

మా ఆత్మీయులు శ్రీముకుందరామ్ హైదరాబాద్ - ఒక చందాను చేర్పించారు


## యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు -

S.B.I.Online A/C No:
నెం:30186257961For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No:
నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,
పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపవచ్చు లేదా

**Paytm** లేదా గోగుల్‌పే ద్వారా 9966250595 **కు కూడా చెల్లించవచ్చు! డి.డి.లు/చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.** లేదా ఓరుగంటి అశ్వద్ధ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును. ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు 9440458966 కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి,మీచిరునామా పంపండి! -సంపాదకులు

**గమనిక:**- యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలు ఒక కార్డుపై వ్రాస్తే ప్రచురిస్తాము.

గాయత్రీ యంత్రము






## సంపాదకీయం

# అగ్రవర్ణాలపేద వారికి మోడీ అందించిన వరం!

ఆగ్రవర్ణాల పేదవారికి కేంద్ర ప్రభుత్వం ప్రసాదించిన వరం. అగ్రవర్ణాలవారిలో పేదలైనవారికి మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయం. దీన్ని భారతీయులందరూ హర్షించాలి. రాజ్యాంగ పితామహుల్లో ఒకరైన డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన బలహీన,బడుగువర్గాల అభ్యున్నతికి భారతదేశంలో పదేళ్ళపాటు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగంలో పొందుపర్చగా, దాన్ని నేటి రాజకీయపార్టీలు ఓట్ల కోసం 70ఏళ్లపాటు రిజర్వేషన్లను పెంచుకుంటూ పోయారు. రాజకీయపార్టీలు స్వార్థచింతనతో వివిధ కులాలను రిజర్వేషన్లలోచేర్చి, ఏ.బి.సి.డి.ఇ.యఫ్ ఇలా కేటగిరి విధిస్తూ, ఆయా కులాల వారికే న్యాయం చేకూరని పరిస్థితికి తీసుకెళ్ళారు. దీంతో అగ్రవర్ణాల పేదవారికి ఈ రిజర్వేషన్ల విధానానికి విసిగివేశారిపోయారు. తమిళనాడులో ఓట్లకోసం రిజర్వేషన్లు 65శాతానికి మించిపోయింది. అగ్రవర్ణాలవారు ప్రభుత్వ పరంగా ఉన్న ఉద్యోగాలు తమకు ఇక రావని నిర్ధారణ చేసుకొని ప్రైవేట్ రంగంలోని ఉద్యోగాలలో చేరిపోతున్నారు.

ఈ పరిస్థితుల్లో దివంగిత ప్రధాని పి.వి.నరసింహారావు సాఫ్టువేర్ రంగాన్ని భారతదేశంలో పెద్ద ఎత్తున ప్రవేశపెట్టారు. వారి దయవలన రిజర్వేషన్ ఫలాలు అందకపోయినా, స్వభావికంగా బ్రాహ్మణులకు ఉన్న మేధస్సుకు తగ్గ సాఫ్టువేర్ రంగంలో వేలాది మంది బ్రాహ్మణులకు ఉపాధి దక్కింది. సాఫ్టువేర్ రంగం భారతదేశంలో లేకపోతే ఎందరో అగ్రవర్ణాలవారు తమ మేధస్సు తగిన గుర్తింపు,ఉపాధి లభించి ఉండేది కాదు. రిజర్వేషన్లవల్ల విసిగివేసారిన అనేకమంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అగ్రవర్ణాల వారు ఎదురుతిరిగే పరిస్థితి ఏర్పడింది. ఇది గమనించినా,గమనించకపోయినా తమ స్వార్థానికి ఎన్నికల తాయిలంలా కేంద్రప్రభుత్వం (భారతీయ జనతాపార్టి) అగ్రవర్ణాల పేదవారికి విద్య,ఉపాధి రంగాల్లో 10శాతం జి.వోను జారీచేయడం అగ్రవర్ణాలవారు ముక్తకంఠంతో అభినందించదగ్గ విషయం. దీంట్లో కూడా రాజకీయం చేయాలని 5శాతం కాపుకులస్థులకు రిజర్వేషన్ ఇస్తానన్న చంద్రబాబును ఎవరూ హర్షించరు. పైగా కాపులు కోరుకుంది ఇది కాదు. అగ్రవర్ణాల పేదలు చంద్రబాబుపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ పరిణామం ఈ ఎన్నికల్లో ఆయన్ను దహించకమానదు.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మెయిల్‌కు yagnopaveetham@gmail.com పంపండి!

# మార్చి నెల ముహుర్తాలు
# మార్చి నెలల,పండుగలు,

పంచాంగకర్త
డా॥శంకరమంచి



మార్చి 2019

2 శనివారం మాఘ బహుళ ద్వాదశి ఉత్తరాషాఢ వృషభ ఉ.11.30 వ్యాపారం, గృహారంభం
3 ఆదివారం మాఘ బహుళ ద్వాదశి శ్రవణం వృషభ ఉ. 11.26 వ్యాపారం, గృహారంభం.
మాఘ బహుళ ద్వాదశి ఉత్తరాషాఢ మీను ఉ.7.37 వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
4సోమవారం మాఘ బహుళ త్రయోదశి శ్రవణం వృషభ ఉ. 11.26 వ్యాపారం, గృహారంభం.
మాఘ బహుళ త్రయోదశి శ్రవణం మీన ఉ.7.33 గృహారంభం. ఫాల్గుణమాసం 7-3-2019 నుండి 5-4-2019 వరకు
మార్చి 2019 7 గురువారం ఫాల్గుణ శుద్ధ విదియ ఉత్తరాభాద్రా మకర తె.4.29 వివాహం.
8శుక్రవారం ఫాల్గుణ శుద్ధ విదియ ఉత్తరాభాద్రా వృషభ ఉ.11.06 గృహారంభం.
ఫాల్గుణ శుద్ధ తదియ రేవతి మకర తె.4.24 వివాహం.
9శనివారం ఫాల్గుణ శుద్ధ తదియ రేవతి వృషభ ఉ.11.02 గృహారంభం
ఫాల్గుణ శుద్ధ తదియ రేవతి వృశ్చిక రా. 11.35వివాహం.
10 ఆదివారం ఫాల్గుణ శుద్ధ చవితి అశ్విని వృషభ ఉ.10.58 గృహారంభం.
ఫాల్గుణ శుద్ధ చవితి అశ్విని మీన ఉ.7.09 వివాహం, గృహారంభం.
13 బుధవారం: ఫాల్గుణ శుద్ధ సప్తమి రోహిణి మకర తె.4.06 వివాహం.
ఫాల్గుణ శుద్ధ సప్తమి రోహిణి మీన ఉ. 6.57 వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
14 గురువారం: ఫాల్గుణ శుద్ధ నవమి మృగశిర మకర తె.4.02 వివాహం.
ఫాల్గుణ శుద్ధ అష్టమి మృగశిర మీన ఉ. 6.53 వివాహం, గృహారంభం. గృహప్రవేశం.
15 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి పునర్వసు కుంభ తె.6.09వివాహం.
16శనివారం ఫాల్గుణ శుద్ధ దశమి పునర్వసు వృశ్చిక రా.11.07 వివాహం.
20బుధవారం ఫాల్గుణ పౌర్ణమి ఉత్తర కుంభ తె.5.49 వివాహం.
21 గురువారం ఫాల్గుణ బహుళ పాడ్యమి హస్త కుంభ తె.5.45 వివాహం.
23 శనివారం ఫాల్గుణ బహుళ తదియ చిత్ర మేష ఉ.8.40 అన్నప్రాశన.
ఫాల్గుణ బహుళ చవితి స్వాతి కుంభ తె.5.38 వివాహం.
25 సోమవారం ఫాల్గుణ బహుళ పంచమి అనురాధ మేష ఉ.8.32 అన్నప్రాశన.
గృహారంభం, గృహప్రవేశం.
27బుధవారం: ఫాల్గుణ బహుళ సప్తమి మూల మేష ఉ.8.24 వివాహం, అన్నప్రాశన, గృహారంభం, గృహప్రవేశం. ఫాల్గుణ బహుళ అష్టమి మూల మకర తె.3.10 వివాహం.
ఫాల్గుణ బహుళ అష్టమి మూల కుంభ తె. 5.22 వివాహం.

## మార్చి-2019

4వతేది మహాశివరాత్రి

8వతేది మీన సంక్రమణ-ఉ.7.47.

చంద్రదర్శనం

20వతేది హెూళీ పండుగ

21వతేది శ్రీలక్ష్మీ జయంతి

## ఏప్రిల్-2019

1వతేదీ అన్నమాచార్య జయంతి.

2వతేది మాసశివరాత్రి

6వతేదీన శ్రీవికారి నామ సంవత్సర ఉగాది

10వతేది శ్రీపంచమి

13వతేది శ్రీరామనవమి

14వతేది భద్రాచలం శ్రీరామ కళ్యాణం

15వతేది స్మార్త ఏకాదశి

16వతేది మధ్వ ఏకాదశి

## మేనెల-2019

2వతేది వరాహ జయంతి

3వతేది మాసశివరాత్రి

6వతేది సింహాచలంలో చందనోత్సవం

9వతేదిశ్రీశంకరజయంతి.

శ్రీరామానుజ జయంతి

# రథసప్తమి గురించి తెలుసుకుందాం!

**రథసప్తమి అంటే...**



సూర్యభగవానుని పూజించే పండగ. మఘమాస శుక్ల పక్ష సప్తమి నాడు ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకుంటారు. రథసప్తమి మహాతేజం. మన ఆధ్యాత్మిక గ్రంథాల ప్రకారం మొత్తం ద్వాదశ ఆదిత్యులు అనగా పన్నెండుగురు సూర్యులు.సంవత్సరంలో ఒక్కో నెలకు ఒక్కో సూర్యుడు ప్రాధాన్యత వహిస్తాడు.

**1.చైత్రమాసంలో వచ్చే సూర్యుడి పేరు 'దాత'**
**2.వైశాఖంలో అర్యముడు,3.జ్యేషటం-మిత్రుడు, 4.ఆషాఢం- వరుణుడు,5.శ్రావణం-ఇంద్రుడు, 6.భాద్రపదం-విష్వంతుడు,7.ఆశ్వయుజం-త్వష్ట8.కార్తీకం-విష్ణువు,9.మార్గశిరం-అంశుమంతుడు,10.పుష్యం-భగుడు,11.మాఘం-పూషుడు, 12..ఫాల్గుణం-పర్జన్యుడు.**

భూమి నుంచి 14.98కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుని కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3లక్షల కిలోమీటర్లు. అవి భూమిని చేరడానికి పట్టేకాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు.

**పురాణ కథనం ప్రకారం.. .**

బాల్యంలో హనుమంతుడు సూర్యుడిని ఎర్రటి తినేపండు అనుకుని తిందామనే ఉద్దేశ్యంతో అక్కడికి ఎగిరి వెళ్ళాడట. అందుకోసం హనుమ వెళ్ళిన దూరాన్ని "యుగ సహస్ర యోజన పరాభాను"అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు.

దీని లెక్క కడితే 'యుగం..12వేల ఏళ్ళు,సహస్రం అంటే వెయ్యి, యోజనం అంటే 8మైళ్ళు,మైలు 1.6కిలోమీటర్లు కలిపి దాదాపు 15కోట్ల కిలోమీటర్లు. ఇది ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్న 14.98కోట్ల కిలోమీటర్లకు దాదాపు సరిపోతుంది. సూర్యకాంతి ఏడు వర్ణాల కలయిక అని వైజ్ఞానికులు చెబుతుంటే. .. ఆయన ఏడు గుర్రాలున్న రథం మీద లోక సంచారం చేస్తాడని వేదవాఙ్మయం చెబుతుంది.

**ఏడు గుర్రాల పేర్లు. :-** 1.గాయత్రి, 2.త్రిష్టుప్పు, 3.అనుష్టుప్పు, 4.జగతి,5.పంక్తి,6.బృహతి,7.ఉష్టిక్కు. వీటి రూపాలు సప్త వర్ణాలకు సరి పోతాయి.రామ రావణ యుద్ధం సమయంలో అలసి పోయిన శ్రీరాముడికి అగస్త్య మహాముని 'ఆదిత్య హృదయం'' ఉపదేశించినట్లు రామాయణంలో ఉంది.ఇందులో 30శ్లోకాలు ఉన్నాయి. వీటి స్మరణ వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం బాగుంటుందని చెబుతారు.సూర్యుడి రథానికి ఉన్న ఇరుసు పగలు,రాత్రికి ప్రతీక అని, చక్రిలకున్న ఆరు ఆకులు రుతువులకు,ధ్వజం ధర్మానికి ప్రతీకలని పురాణాలు వెల్లడిస్తున్నాయి. అందుకే సూర్యుడి జన్మదినాన్ని ఆయన పేరుతో కాకుండా రథసప్తమి అని పిలుస్తారు.

ఈరోజు నుండి ఆదిత్యుని శక్తి భూమికి పుష్కలంగా లభిస్తుంది. సర్వదేవతామయుడైన ఆదిత్యుని ఆరాధించడం చేత తేజస్సు,ఐశ్వర్యం, ఆరోగ్యం సమృద్ధిగా లభిస్తాయి.

**రథసప్తమి రోజు: -** సూర్యోదయ స్నానంతో సప్త జన్మల పాపాలు నశించి,రోగము,శోకము వంటి ఇబ్బందులు తొలగు తాయి. ఈరోజున స్నానం చేసేటప్పుడు సూర్యనారాయణుని మనసారా ధ్యానించి తలపై జిల్లేడాకులు,రేగాకులు పెట్టుకొని స్నానం చేయాలి అని ధర్మశాస్త్రం చెబుతుంది. జిల్లేడు ఆకునకు అర్కపత్రమని పేరు.సూర్యునికి "అర్క"అని పేరు. అందువలన సూర్యునికి జిల్లేడు అంటే ఇష్టం. ఏడు జిల్లేడు ఆకులు సప్తాశ్వములకు చిహ్నం మాత్రమే గాక, ఏడు జన్మల్లో చేసిన పాపములను,ఏడు రకములైన వ్యాధులను నశింపజేస్తాయి. ఈరోజు ఉపవాసముండి సూర్య సంబంధమగు రథోత్సవాది కార్యక్రమములలో కాలక్షేపం చేయాలి. ఇట్లు రథసప్తమి వ్రతముచే సూర్యభగవానుని అనుగ్రహముచే ఆయురారోగ్యాది సకల సంపదలు పొందుతారని పురాణప్రబోధము.

**స్నానము చేసేటప్పుడు చదువ వలసిన శ్లోకాలు:-**

***నమస్తే రుద్ర రూపాయ రసానాం పతయే నమ:***
***అరుణాయ నమస్తేస్తు హరివాస నమోస్తుతే।***
***యద్యజ్జన్మ కృతం పాపం మయా జన్మసు సప్తసు।***
***తన్మే రోగంచ శోకంచ మాకరే హంతు సప్తమీ॥***
***ఏతజ్జన్మ కృతం పాపం యజ్జన్మాంత రార్జితమ్।***
***మనో వాక్కాయజం యచ్చ జ్ఞాతాజ్ఞాతే చ యే పున:॥***
***ఇతి సప్త విధం పాపం స్నానాన్మే సప్త సప్తికే।***
***సప్త వ్యాధి సమాయుక్తం హరమాకరి సప్తమీ॥***

**పూజా విధానం:-** చందనంతో అష్టదళ పద్మాన్ని లిఖించి, ఒక్కొక్క దళం చొప్పున రవి,భాను,వివస్వత,భాస్కర, సవిత,

మిగతా ప్రక్కపేజీలో. ..

సాధనకు ఉపయోగించిన సమయం సఫలమవుతుంది. దానానికి వినియోగించిన ధనం సద్వినియోగమౌతుంది.

7వ పేజీ తరువాయి. .... . .



అర్క,సహస్రకిరణ,సర్వాత్మక- అనే నామాలు గల సూర్యుణ్ణి పూజించాలి. ఎర్ర చందనం,ఎర్రరని పువ్వులతో సూర్యుని అర్చించడం విశిష్టమైనది.ఆవు పేడతో చేసిన పిడకలను కాల్చి ఆ వేడిలో క్షీరాన్ని వండి సూర్యునికి నివేదించాలి. ఆ క్షీరాన్ని చెరుకుముక్కలతో కలుపుతూ ఉండాలి. దానిని చిక్కుడు ఆకులలో ఉంచి నివేదిస్తారు. చిక్కుడు, జిల్లేడు,రేగు-పత్రాలలో సౌరశక్తి విశేషంగా నిక్షిప్త మై ఉంటుంది. జిల్లేడు,రేగు,అక్షతలు, చందనాలు కలిపిన నీటితోగాని,పాలతో గాని,రాగిపాత్ర ద్వారా అర్ఘ్యమివ్వడం మంచిది.మనం చేసే పూజలు,వ్రతాలు అన్నీ పుణ్యం సంపాదన కొరకే. శివకేశవులకు ఇరువురికీ

మాఘమాసం ప్రీతికరమైనది.ఈనాటి నుండే వేసవి ప్రారంభమైనట్లే.

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్-ఆరోగ్య ప్రధాతగా శ్రీసూర్యదేవుని చెప్తారు. ఈ మహా పర్వదినాన ఆ సూర్య భగవానుని భక్తి,శ్రద్ధలతో పూజించి పూర్తి ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని పొందుదాం!

ఆదిత్యహృదయం,సూర్యస్తోత్రం,నవగ్రహ స్తోత్రం తప్పక పారాయణ చేయడం సకల శ్రస్త్రయోదాయకమని గురువాక్య. మాఘ శుద్ధ షష్టి నాడు నూరిన నువ్వుల ముద్దతో శరీరానికి నలుగు పెట్టుకుని అందుబాటులో ఉన్న నది,చెరువు దగ్గర స్నానం చేయాలి. ఈరోజు అంటే మాఘ శుద్ధ షష్టి రోజున ఉపవాసం ఉండి సూర్య ఆలయానికి వెళ్ళి పూజ చేయాలి. ఆ మార్నాడు అంటే సప్తమి తిథిన సూర్యోదయానికి ముందే మాఘ స్నానం చేయాలి.

సూర్యుడు మకరంలో ఉండగా వచ్చే ఈ దివ్య సప్తమినాడు సూర్యుని నమస్కరించి పై శ్లోకాలు చదివి స్నానం చేస్తే సమస్త వ్యాధులు,ఇబ్బందులు తొలగుతాయని శాస్త్ర వచనం.

ఈ జన్మలో చేసి,గత జన్మలో చేసిన,మనస్సుతో, మాటతో, శరీరంతో,తెలిసీ,తెలియక చేసిన సప్త విధాలైన పాపాలను పోగొట్టేశక్తి ఈ రథసప్తమికి ఉన్నది. ఈ రోజున తల్లిదండ్రులు మరణించిన వారికి తర్పణం విడుస్తారు. ఈరోజు ఆకాశంలో నక్షత్ర కూటమి రథం ఆకారంలో ఉంటుంది.

రోగనివారణ/సంతానప్రాప్తి కోసం రథసప్తమి వ్రత విధానం

స్నానానంతరం గట్టు దగ్గర పొడి బట్టలు మార్చుకుని పూజ చేయాలి. అష్టదళ పద్మం ముగ్గు (బియ్య పిండితో) అందులో సూర్యనామాలు చెప్తూ 7రంగులు నింపాలి. అష్టదళ మధ్యలో శివపార్వలులను పెట్టి పక్కనే ఒక కొత్త తెల్లని వస్త్రం పరచి దానిమీద సూర్యుడు రథాన్ని (7గుర్రాలు) నడుపుతున్న బంగారు లేదా బంగారు రంగుగల రథాన్ని ఉంచి,కుముమాదులు దీపము లతో అలంకరించి అందు ఎర్రని రంగుగల పువ్వులు సూర్యుని ప్రతిమ నుంచి సూర్యునికి పూజ చేయాలి. సంకల్పం చెప్పుకోవాలి. ఎవరిరోగ నివారణ కోసం చేస్తున్నామో ,ఎవరికి సంతానం కలగాలని చే0స్తున్నామో వారి పేరుతో గోత్రనామాలు చెప్పుకొని పూజ చేసి, ఈ బంగారు ప్రతిమను ఒక గురువనకు దానం ఇవ్వాలి. తరువాత ప్రతి నెల సప్తమిరోజు సూర్య భగవానుడికి నమస్కరించి సంకల్పం చెప్పుకొని ఉపవాసం ఉండాలి. ఈ సంవత్సరకాలం నియమంగా నిష్టగా ఉండాలి. సూర్య భగవానుడికి అర్ఘ్యం ఇవ్వాలి. ఇలా శక్తి,ఆసక్తి కలిగినవారు చేసినచో వారికి సూర్యభగవానుడి అనుగ్రహం కలుగుతుంది.

**పాయసాన్నం-పరమౌషధం-** రథసప్తమి రోజున ఉద॥8గంటల లోపు వాకిల్లో పొయ్యిని పెట్టి కొత్త బెల్లం,చెరకు,ఆవుపాలతో పాయసాన్నం చేసి స్వామికి నివేదనచేసి తంటే నరాలు,కీళ్ల నొప్పులు,హృద్రోగ సంబంధ వ్యాధులు నశిస్తాయి. స్వామికి సమర్పించిన తీపి పదార్థంపై లేలేత సూర్యుడి కిరణాలు పడడం వల్ల శరీరంలో రోగ నిరోధకశక్తి పెరిగి,మధుమేహవ్యాధిని తగ్గిస్తుంది. పాయసాన్నంలో వాడే చెరకు వల్ల పళ్ళు,దవడలు, నరాలకు శక్తి వస్తుంది. రథసప్తమి రోజు నదులు,చెరువుల్లో తలపై దీపం పెట్టి వదిలివేస్తే మరుజన్మ ఉండదని భక్తుల విశ్వాసం. జిల్లేడు ఆకులు శిరస్సున,రెండు భుజాలపైన రేగుపళ్లు పెట్టుకుని స్నానం చేస్తే ఏడు జన్మల రోగాలు పోయి,మనస్సు,నవరంధ్రాలు, పంచేంద్రియాలు సుషుప్తావస్థ నుంచి జాగృతావస్థలోకి వస్తాయని చెబుతారు. రథసప్తమిరోజున సూర్యనారాయణుని దర్శనం వల్ల ,అభిషేకం చేసిన అరుణశిల కిరణాల స్పర్శతో భక్తుల రోగనివారణ కలుగుతుందని ఆస్తికుల విశ్వాసం.

ఉపకారం పొందినవారు మరువకూడదు. ఉపకారం చేసినవారు గుర్తుంచుకోకూడదు.

# ప్రణబ్‌కు భారతరత్న,సిరివెన్నలకు పద్మశ్రీ ఇవ్వడం జాతికే గర్వకారణం!





మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి "భారతరత్న",సిరివెన్నల సీతారామ శాస్త్రికి "పద్మశ్రీ" అవార్డులు ప్రకటించడం యావత్ బ్రాహ్మణజాతి గర్వపడాలి. ప్రణబ్ ముఖర్జీ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తి.రాజకీయరంగాన అంచెలం చెలుగా ఎదిగిన మహోన్నతమైన వ్యక్తిత్వంగల నాయకుడు. ప్రణబ్ జర్నలిస్టుగా కూడా పినచేసిన అనుభవం వుంది. ఆయనకు వీలున్నప్పుడల్లా తన భావాలను అక్షరరూపంలో ఆవిష్కరించారు. 1987లో "అఫ్ ద ట్రాక్"పుస్వకాన్ని,1992లో "సాగా ఆఫ్ స్ట్రగుల్ అండ్ సాక్రిఫైస్", "ఛాలెంజశ్రీస్ బిఫోర ద నేషన్ "పుస్తకాలను,2014లో 'ద డ్రమాటిక్ టెకేడ్","ద డేస్ ఆప్ ఇందిరాగాంధీ ఇయర్స్"అనే పుస్తకాలను రచించారు. భారతదేశ 13వ రాష్ట్రపతిగా ఆయన తనదైన ముద్రను చూపించారు. నేరగాళ్ళ క్షమాభిక్ష విషయాన్ని తీవ్రంగా పరిగణించి,వారికి ఉరి,యావజ్జీవ శిక్షలను విధించారు.లైంగిక నేరాలను తీవ్రంగా పరిగణించేలా, ఐ.పీ.సీ,ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్,క్రిమినల్ ప్రొసీ.ర్ కోడ్‌లలో సవరణలు ఈయన రాష్ట్రపతిగా (2013)లో సవరణలు చేశారు. వీరికి ప్రతిష్టాకరమైన "భారతరత్న" అవార్డు లభించడం అభినంద నీయం.

***ఇక మన "సిరివెన్నెల సీతారామశాస్త్రి గురించి . . .***

అక్షరానికి కొత్త సొగుసులు తొడిగిన ఈతరం గేయరచయిత. పాటను గంగా ప్రవాహంలా మార్చి చైతన్యం తీసుకువచ్చిన సాహిత్య నేర్పరి. చెంబోలు సీతారామశాస్త్రికి "పద్మశ్రీ' గౌరవం దక్కటం ప్రతి తెలుగువారికీ ఒక గుర్తింపు దక్కిందని సంబరపడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని శివినిలో జన్మించిన సీతారామశాస్త్రి,అనకాపల్లిలో హైస్కూలు విద్యాభ్యాసం,కాకినాడలో ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్,విశాఖపట్టణంలోని ఆంధ్రాయూనివర్శిటీలో ఒక ఏడాది ఎమ్.బి.యస్.చదివాక,టెలిఫోన్ శాఖలో అసిస్టెంటుగా ఉద్యోగం చేరారు. కాకానిడలో ఉద్యోగం చేస్తూనే ఎం.ఏ.,చేశారు. అక్కడే పలువురు సాహితీవేత్తలతో ఆయనకి పరిచయం జరిగింది. భరణి అనే కలం పేరుతో పలు పత్రికల్లో కథలు,కవితలు రాశారు. 1985లో కె. విశ్వనాథ్ "సిరివెన్నెల" చిత్రంలో సీతారామశాస్త్రి గీత రచయితగా సినీరంగ ప్రవేశం చేశారు. సినీరంగంలో గీత రచయితగా ఆయన చేసిన23ఏళ్ళగా చేసిన కృషికి ఈ "పద్మ"లభించడం అభినందించదగ్గది.


# భారత పతాక ఆవిష్కకర్త పింగళికి, బ్రిటీషువారిని ఎదురొడ్డిన ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరికి,భారత మాజీ ప్రధాని పి.వి.నరసింహారావులకు భారతరత్నలు ఇవ్వరా? వారికి అర్హత లేదా? కేంద్రప్రభుత్వ పెద్దలు వెల్లడించాలి.





భారత పతాక ఆవిష్కర్త పింగళి వెంకయ్యకు,బ్రిటీషువారిని ఎదురొడ్డి కాల్చురా అని గుండెను చూపిన ధీరోధాత్తుడైన మాజీ ముఖ్యమంత్రి , పేదల బడుగువర్గాలవారి అభ్యున్నతికై తన ఆస్థులను ఆరతి కర్పూరంలా కరగదీసి, మర ణించే నాటికి తిండికిలేని స్థితికి చేరిన త్యాగమూర్తి అయిన టంగుటూరి ప్రకాశం పంతులు మైనార్టీ లో ఉన్న కేంద్రప్రభుత్వాన్ని ఐదేళ్ళపాటు తన చాణిక్యతతో నడుపుకొచ్చిన,14బాషలు అవలీలగా మాట్లాడిన, భారతదేశంలో సాఫ్టువేర్ రంగాన్నిచ్చిన వ్యక్తి అయిన దివంగిత భారత ప్రధాని పి.వి.నరసింహారావుకు భారత రత్న అందుకొనే యోగ్యత లేదా? ఈ నేతలకు భారతరత్న లభించేందుకు నడుంబింగించి చిత్త సుద్ధితో డిమాండ్ చేసే బ్రాహ్మణ సంఘ నేతలు లేరా? దక్షిణాది రాష్ట్రాలంటే ఉత్తరాది వారికి ఇంత చులకనా? దివంగతులైన వారికి భారతరత్నలు ఇస్తున్నారు గదా? మరి వీరికి కేంద్రప్రభుత్వాలు ఎందుకు ఇవ్వడంలేదు. జాతీయస్థాయి లోని బ్రాహ్మణసంఘాల నేతలు ఇందుకోసం పోరాడాల్సివుంది.

దుష్టులు తమకు ప్రయోజనం లేకపోయిన నిష్కారణంగా ఇతరులకు హాని కలిగిస్తారు.




# 10శాతం అగ్రవర్ణాల పేదల రిజర్వేషన్లలో కాపులకు 5శాతం ఇస్తాననడం చంద్రబాబు చేస్తున్న చారిత్రక తప్పిదం!

అణిగారిపోయిన అగ్రవర్ణాల పేదలకోసం కేంద్రప్రభుత్వం 10శాతం విద్య,ఉపాధి రంగాలకు ఇచ్చిన అవకాశాన్ని కాపులు ఎవరూ తమకు ఇవ్వమని కోరకున్నా, చంద్రబాబు ఇందులో 5శాతం కాపులకు కేటాయిస్తామనడం అగ్రవర్ణాల పేద బ్రాహ్మణులను,వైశ్యులను,రెడ్లు,చౌదరి కులాల వారికి ద్రోహం చేయడమే. దీన్ని అగ్రవర్ణాలవారు ముక్తకంఠంతో ఖండించాల్సి ఉంది. ఈ రిజర్వేషన్ల విధానంతో తమ భవిష్యత్తు అంధకారమైందన్న తీవ్ర ద్వేషంతో ఉన్న అగ్రకుల పేదవారికి మోడీ ఇచ్చిన వరాన్ని చంద్రబాబు కాలరాయడమే ఇది. అయినా కులాల ప్రాతిపదకకు పనికిరాదని దానికిందకు రాదని ఆర్థిక అసమానతలవల్ల వెనుకబడిన అన్ని కులాల లబ్ధికోసమని కేంద్ర వెల్లడిస్తే,చంద్రబాబు కాపులకు మాత్రమే 5శాతం అని కేటాయించాలని జి.వో విడుదల చేయడం. రాజ్యాంగపరంగా,న్యాయపరంగా విరుద్ధమే. ఈ జి.వోపై అగ్రకులాలవారు కోర్టులో వేస్తే ఈ రిజర్వేషన్ ప్రత్యేకంగా ఒక కులానికి ఇవ్వడం జరుగదు. కావున అగ్రకులాల రిజర్వేషన్ కమిటీవారు చంద్రబాబు ఇచ్చిన ఈ జి.వోపై న్యాయపోరాటం చేయాల్సి ఉంది.చంద్రబాబు వ్యవహారం **"అమ్మపెట్టదు అడుక్కుతననివ్వడు"** అన్న చందంగా కేంద్రం ఇచ్చిన ఈ వరాన్ని కూడా అగ్రవర్ణాల అందరికీ దక్కకుండా చేయడం ఎంతవరకు భావ్యం?

ఆంధ్రప్రదేశ్‌లోని బ్రాహ్మణ నాయకులు గానీ,అగ్రకులాలకు నాయకత్వం వహించేవారు నోరుమెదపకపోతే మన జాతికి ద్రోహం చేసినవారమౌతామన్నది గుర్తించాలి. చంద్రబాబును కలిసి కాపులంటే మాకు గౌరవమే,కాని ఒక కులానికే 5శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారని అడగరేం? కనీసం పత్రికాప్రకటనలు కూడా ఇచ్చి ఖండించలేదు. ఇది చాలా అన్యాయం.

మనవారికి ఆ దమ్ములేకపోతే అన్యకుల అగ్రవర్ణాలవారిని చైతన్య పరిచి ఒక వేదిక ద్వారానైనా ఈ అరాచకాన్ని అడ్డుకోవాలి. ఎన్నికల కోడ్ రాకముందే చంద్రబాబును కలిసి ఇది అగ్రవర్ణాల పేదలందరికీ మీరు చేస్తున్న ద్రోహం మని చెబుతూ ,కులప్రాతిపదికగా రిజర్వేషన్లు 50శాతంకు మించి ఉండకూడదన్న నిబంధనలకు వ్యతిరేకంగా కేవలం అన్ని అగ్రవర్ణాల పేదలకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన జి.వోను మీరెలా భిన్నంగా జి.వో ఇస్తారని నిలదీయండి.చంద్రబాబుకు కాపులపట్ల చిత్తసుద్ది లేదన్నది మరోసారి ఋజువవుతున్నది. 50శాతంకు మించి రిజర్వేషన్ ఇస్తున్నారని,అసెంబ్లీ సాక్షిగా మోసం చేసి,వారిచేత సన్మానాలు,మిఠాయిలు పంచుకొని, తన బాధ్యత అయిపోయిందని,ఇక కేంద్రమే చేయాలని చెప్పడం బాధ్యతారహితం. కేంద్రంతో చెట్టాపట్టాలేసుకొని తిరిగినప్పుడు ఈ విషయంపై ప్రధానితో ఒక్కసారైనా ప్రస్తావించిన దాఖలాలు లేవు. ఇపుడు తాను కల్పిస్తానన్న ఈ 5శాతం రిజర్వేషన్ న్యాయపరంగా దక్కుతుందా? అంటే అదీ లేదు. ఇలా కాపులను పలుసార్లు మోసం చేయడం చంద్రబాబుకే చెల్లింది. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.వెయ్యికోట్లు అన్నారు. కాకపోతే వారి పట్ల చిత్తసుద్ది ఉంటే 2వేలకోట్లు కేటాయించాలి. అది తనచేతుల్లో చేయగల పని. తన చేతల్లోలేనిది చేశానని ఆ సామాజికవర్గాన్ని మభ్యపెట్టడం ఎంత వరకు సమంజసం? విజ్ఞులైన కాపు సామాజిక వర్గానికి చెందినవారు ఇది గమనించాలని మనవి చేస్తున్నాము.

**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే !**



# ఫిబ్రవరి బడ్జెట్‌లో కార్పొరేషన్ కనీసం మిగతా రూ.215కోట్లు పొందగలదా?



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 500కోట్లతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయగలమని హామీ ఇచ్చారు. హామీ మేరకు కార్పొరేషన్‌ను ఒక ఏడాది ఆలశ్యంగా 2015లో ఏర్పాటు చేవారు. నాలుగున్న ఏడాదిలో రూ. 285కోట్లు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసింది. అయినా దీంట్లో ఇంకా రూ. 5కోట్ల మేరకు నిధులను ప్రభుత్వం విడుదల చేయాల్సివుంది. కాగా సుమారు 4వేల 700మందికి చెందిన భారతి,కశ్యపవంటి పథకాల లబ్దిదారులు ఆ నిధులకోసం ఎదురుతెన్నులు చూస్తున్నారు.

ఇక ఇటీవల మన ముఖ్యమంత్రి నారావారు ఎన్నికల తాయిలాలగా పెన్షన్లకు రెట్టింపు చేస్తున్నట్లు,అదీ జనవరి నుండి పంపిణీచేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ లబ్దిదారులతోపాటు,ఈ కార్పొరేషన్ వారికి కూడా పెన్షన్లు రెట్టింపు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి కే.ఇ.గారు సెలవిచ్చారు. పాత బకాయి పెన్షన్లేరాక కార్పొరేషన్ లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

2019మార్చి/ఏప్రిల్‌లో జరిగే ఎన్నికలలోపు కార్పొరేషన్‌కు ఇచ్చన వాగ్దానం మేరకు రూ. 500కోట్లలో ఇచ్చిందిపోను మిగతా రూ. 215కోట్లు వెంటనే విడుదలచేయాలని బ్రాహ్మణసంఘాలు కోరుతున్నాయి. ఈ మేరకు కార్పొరేషన్ ఛైర్మన్ ఎపుడూ ప్రభుత్వాన్ని కోరడానికే ఆయనకు కుదరలేదు. రాష్ట్రం నలుమూలల నుండి బ్రాహ్మణ సంఘాలవారుఅలాగే పార్టీలోని వారే ఆయనపై చేసే ఆరోపణలు సమాధానాలు ఇచ్చుకోవడానికి లేదా ఆ ఆరోపణల వల్ల తన పదవి ఎపుడు ఊడిపోతుందో అని దాన్ని సరిచేసుకోవడం కోసమో సమయం కేటాయించాల్సి వస్తుంది. పాపం ఆయనకు తీరికెక్కడిది? 2019-20 బడ్జెట్ ప్రవేశపెట్టేలోగా మిగతా రూ. 215 కోట్లు + పెంచిన పెన్షన్ల తాలూకు పెరిగే మొత్తాన్ని మంజూరు చేయవలసివుంది. ఈమొత్తం మంజూరు చేయకపోతే చంద్రబాబు,తెలుగుదేశం ప్రభుత్వం,కార్పొరేషన్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీలో ఉన్న బ్రాహ్మణ నేతలకు రేపు ఎన్నికల్లో ఓట్లు అడిగే అవకాశాన్ని కోల్పోతారన్నది నిజం.

అగ్రవర్ణాలలో ఉన్న మైనార్టీ సామాజికవర్గానికి చెందిన బ్రాహ్మణులకు ఇతోధిక న్యాయం చేయడమన్నది బ్రాహ్మణుల డిమాండ్‌లో తప్పులేదన్నది అందరికీ తెలిసిందే.

# సొమ్మొకరిది-సోకు మరొకరిది చందంగా క్రెడిట్ సొసైటి



పూర్వ బ్రాహ్మణకార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్ కృష్ణారావు,మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చెంగవెల్లిలు బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రభుత్వాలు మారినప్పుడు కార్పొరేషన్ ఉంచుతారో,లేక రద్దుచేస్తారో అన్న సంశయంతో వారు ముందుచూపుతో "బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని" ఏర్పాటు చేయారు. కార్పొరేషన్‌కు మంజూరు అయిన నిధులలో కొంతమొత్తాన్ని సుమారు 60కోట్ల మేర మూలధణంతో పేద బ్రాహ్మణులకు స్వల్పకాలిక ఋణాలు,దీర్ఘకాలిక ఋణాలు తక్కువ వడ్డీకి ఇవ్వాలని సంకల్పించారు. వారు క్రెడిట్ సొసైటీకి సభ్యత్వాలు స్పెషల్ క్యాంపుగానిర్వహించి డిపాజిట్ చేశారు. తద్వారా పారిశ్రామికవేత్తలను ఋణాలు ఇవ్వాలని సంకల్పించారు. ఈలోగా ఐ.వై.ఆర్,వెంకట్‌లు కార్పొరేషన్ నుండి బయటికి వెళ్లిపోయారు. క్రెడిట్ సొసైటి ఋణాలు ఇపుడు విచ్చలవిడిగా ఇస్తున్నారు. ఐ.వై.ఆర్.చెంగవెల్లివెంకట్‌లు ముందుచూపుతో క్రెడిట్ సొసైటి ఏర్పాటు చేసినందునే ఈరోజు రూ. 10లక్షల కార్లు,ఆటోలు సొసైటీద్వారా ఇస్తున్నారు. క్రెడిట్ సొసైటీకి చట్టభద్రతలేదని సాక్షాత్తు రాష్ట్ర ఆర్థికమంత్రి యనమలరామకృష్ణుడు తెలుపగా, ఇదే కార్పొరేషన్ ఋణాలు ఇపుడు చంద్రబాబు కార్ల ఋణాలు ఎలా ఇచ్చారో సెలవివ్వాలి.

# కళ్యాణ మస్తు రూ.75వేలు కంటితుడిపేనా?



బ్రాహ్మణుల్లో పౌరోహిత్యం,అర్చక వృత్తి చేస్తున్న యువకులకు వివాహంలో నెలకొంటున్న జాప్యాన్ని నివారించేందుకు బ్రాహ్మణ యువతులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి నారావారు సంక్రాంతి కానుకగా కల్యాణమస్తు పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్య వెల్లడించడం ఆశ్చర్యంగా ఉంది. ఐ.వై.ఆర్ కృష్ణారావు ఉన్నప్పుడే **చంద్రశేఖర పథకం** పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని,ఇందుకు నూతన వధూవరుల పేరుతో **రూ.లక్ష రూపాయలను** బ్యాంకులో డిపాజిట్ చేసేలా రూపకల్పన చేశారు. అయితే ముఖ్యమంత్రి ఈ పథకానికి అంగీకారం తెలుపకపోవడంతో,అంతేగాక తగు నిధులు కేటాయించక పోవడంతో అపథకం అటకెక్కింది. కాగా..ఆనందసూర్య చైర్మన్ అయిన తర్వాత రెండు మహానాడులలో **కల్యాణ లక్ష్మీ**పేరుతో ఇస్తున్నట్లు ప్రకటించుకున్నారు తప్ప కార్యరూపం దాల్చలేదు. దీనివిషయమై చైర్మన్ ఆనందసూర్య ప్రెస్‌వారికి పలు ఇంటర్వ్యూలలో ఈపథకం ద్వారా అందజేస్తుతన్నట్లు వెల్లడించారు. అయితే ఇప్పటికి ఒక్కరికీ కూడా అందజేయలేదు.అలాంటి ఈపథకం మళ్ళీ “కల్యాణమస్తు”తో ముఖ్యమంత్రి ప్రకటన చేస్తూ వెల్లడించడం జరిగింది.ఈ కల్యాణమస్తు పురోహితులను, అర్చకులను, వేదపండితులను బ్రాహ్మణ యువతులు వివాహం చేసుకుంటే వారికి రూ.75వేలు కానుకగా ఇస్తుందన్నారు. 1,ఏప్రిల్ 2018 అనంతరం వివాహం చేసుకున్నవారు ఈ పథకానికి అర్హులని జనవరి 15వతేదీ నుండి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చుని తెలిపారు. **ఈపథకం ఏప్రిల్ నుండి మొదలవుతుందని వెల్లడించడంలో ఇది ఏప్రిల్ ఫూల్ చేయడానికా?** చిత్తసుద్ధితో నిర్వహించే పథకమేనా అని అనుమానం వస్తుంది. ఎందుకంటే గత ఏడాది తాలూకు విద్యాసంవత్సరం సగం పూర్తిఅయినా ఇప్పటికీ భారతీ స్కీం డబ్బులు వారి ఖాతాల్లో పడలేదు. అంతేకాదు కశ్యప పెన్షన్లు గత మూడు నెలలగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ పడలేదు. ఇది ఎలెక్షన్ స్టంటేనా? పసుపు-కుంకుమ కింద డ్వాక్రా మహిళా చెల్లెమ్మలకు పోస్టుడేటెడ్ చెక్కులిచ్చినట్లు ఇస్తారా?లేక మరేం చేస్తారో కాలమే చెప్పాలి మరి. నిధులలేమి కార్పొరేషన్‌ను ఆందోళనపరుస్తున్నది.కాగా **కొసమెరుపు-తెలంగాణాలో ఇదే పథకం క్రింద అర్చక,పురోహితులకు రూ.3లక్షల రూపాలయలు అందజేస్తున్నారు.**

# బ్రాహ్మణ కార్పొరేషన్ పెన్షన్లు రెట్టింపు అవుతాయా?

చంద్రబాబు ఎన్నికల తాయిలాల్లో భాగంగా ఇటీవల అన్నిరకాల పెన్షన్లను రెట్టింపు చేస్తామని ప్రకటించారు. ఈ జనవరి నుండే పెరిగిన పెన్షన్లు ఇస్తామని తెలిపారు. అయితే..బ్రాహ్మణ కార్పొరేషన్‌లో ఇవ్వాల్సిన కశ్యప పథక లబ్ధిదారులకు గత మూడునెలలగా ఇస్తామన్న నెలకు వెయ్యి రూపాయలే వారి ఖాతాల్లో జమ కాలేదు. ఇక రెట్టింపు వస్తుందా అని చాలామంది లబ్ధిదారులు సంశయిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి దీన్ని ధృవీకరించారు. కానీ ఆర్థికశాఖామంత్రి యనమల దీని విషయమై నోరు మెదపలేదు. వివిద పథకాల క్రింద సుమారు ఐదువేల మందికి ఇవ్వాల్సిన రూ.5కోట్లు బకాయిలే ఎప్పుడు తీరుస్తారో తెలియని పరిస్థతి. మరి ఎన్నికల సమయం కదా ఏదో ఒక అడ్జెస్ట్‌మెంటుతో రెండు,మూడు నెలలు వేరే పథకానికి కేటాయించిన నిధులు సరిపెడ్తారేమో ఏమో వేచిచూడాలి మరి.

# ఏ.పి.బ్రాహ్మణ కార్పొరేషన్ సమాచారం

***లైఫ్ సర్టిఫికెట్టు:-*** కశ్యప పథకం క్రింది పెన్షన్లు పొందుతున్నవారు వెంటనే **“లైఫ్‌సర్టిఫికెట్”** అప్‌లోడ్ లేదా కార్పొరేషన్ ఈ.మైల్‌కు పంపగలరు. అలా లైఫ్ సర్టిఫికెట్టు పెట్టకపోతే జనవరి నుండి పెన్షన్ కార్పొరేషన్ నిలుపదల చేస్తారు.గమనించగలరు.

**కొత్త పెన్షన్లకు దరకాస్తు చేసుకోవచ్చు:-** 60సం॥లు నిండిన బ్రాహ్మణ వృద్ధులు,వికలాంగులు (వయసు నిమిత్తం లేదు),వితంతువులు (వయసు నిమిత్తం లేదు),50సం॥లు నిండిన ఒంటరి మహిళలకు కార్పొరేసన్ ద్వారా కశ్యప పెన్షన్లు మరియు భారతి పథకం ద్వారా 1వ తరగతి నుండి పి.జి.పోస్టుగ్రాడ్యుయేట్ చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇవ్వడానికి **ఫిబ్రవరి 5,6,7(కేవలం మూడు రోజులు) మాత్రమే అవకాశం కల్పించారు.** ఆన్‌లైన్లో దరకాస్తుచేసుకోవాలి.

**వశిష్ట పథకం ద్వారా పోటీపరీక్షలకు శిక్షణ ఇవ్వడం: రాష్ట్రంలోని బ్రాహ్మణులకు అందరికీ తెలియకముందే ఐ.ఏ.యస్,కోచింగ్ ముగిసింది. ఇక గ్రూప్ 1కు శిక్షణకు దరకాస్తు జనవరితో అయిపోయింది. తెలియనివారికి దేవుడే దిక్కు.**

# త్రిబులెస్ సత్తెనపల్లె సభలో ఎన్నెన్నో విన్యాసాలు


పట్టణంలో జరిపిన ర్యాలీ

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జనవరి 6వ తేదీన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన సభకు అతిరథ మహారథులు హాజరయ్యారు. ఒక్క విశాఖ శ్రీస్వరూపానందేంద్ర స్వామివారు,కోనరఘు మినహా అందరూ వచ్చినట్లే. ఈ సభను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సర్వసభ్య సమావేశం అన్నారు.


ఈ సమావేశానికి విచ్చేసిన ఆశేష జనవాహిని వీరే!


శ్రీమతి యామినీచౌదరిశర్మ మన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దృశ్యం


అయితే కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యులు అందరూ కూడా హాజరుకాలేదు. వారికి వాట్సాప్ మెజేజ్‌లే తప్ప,కార్యవర్గ సభ్యులందరికీ వ్యక్తిగత ఆహ్వానాలు లేవు. సత్తెనపల్లిలోని జరుగుతందని బ్రాహ్మణులు ఎక్కువ మందే విచ్చేశారు. ఈ సమావేశంలో చాలా విన్యాసాలు జరిగాయి. అందులో తెలంగాణాలో యామిని చౌదరిగా ప్రఖ్యాతిగాంచి,అనేక యూట్యూబ్‌లలో తన వాదనలు వినిపించిన యామిని ఈ సమావేశంలో యామిని శర్మగా పరిచయం చేశారు. ఆమె ప్రసంగించారు.


శ్రీమతి యామినీచౌదరిశర్మ ను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘ నేతలు

ఆమెకు సన్మానాలు గట్రా జరిగాయి. సమావేశంలో ఆమె సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఆమెను అనుసరిస్తూ సమాఖ్య అధ్యక్షకార్యదర్శులు శ్రీకాంత్,సతీష్‌లు వున్నారు. తెగ ఆనందపడిపోయారు. ఇంతకు ఆమె యామిని చౌదరా? లేక యామిని శర్మనా? అనేది ఆమెప్రక్కన సీటులో కూర్చున్న శ్రీకాంత్,సతీష్‌లే వెల్లడించాలి. వేణుగోపాలాచారిని అడిగితే ఆయన చెప్పగలరు. ఆయన ప్రాతినిధ్యంవహిస్తున్న టి.ఆర్. యస్ పార్టీ నేత కే.సి.ఆర్‌ను యామినిచౌదరి పేరుతో యూట్యూబులో తిట్టనితిటుతిట్టినందుకు ఆయనకు గుర్తుండే ఉంటుంది.


మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రెంటచింతల దీప్తి కి సభాస్థలిలోనే శ్రీమంతం కార్యక్రమం.


మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రెంటచింతల దీప్తి శ్రీమతి యామిని చౌదరిశర్మకు సన్మానిస్తున్నదృశ్యం


బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షునిగా శ్రీకాంత్

సత్తెనపల్లి: బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా జ్వాలాపరపు శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని సత్యధ్యాన మందిరంలో ఆదివారం నిర్వహించిన సమాఖ్య రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అనంతపురానికి చెందిన శ్రీకాంత్ వరుసగా మూడోసారి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న బ్రాహ్మణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు, తదితరులు ఉన్నారు.

ఇక ఈ సమావేశంతో బ్రాహ్మణులకు ఒరిగింది ఏమిటో అర్ధంకాలేదు. డ్రామా కంపెనీలో వారు తమ జాతి సమస్యలు తెలపడం,తాము ఉద్దరించనున్నట్లు తెలపడం,సన్మానాలు,శాలువలు గట్రా భోగాలు అందుకోని వెళ్ళడం జరిగింది. ఇదే సభలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రెంటచింతల దీప్తికి శ్రీమంతం జరపడం ఈ సమావేశంలో హైలెట్.డబులెస్‌వారు జరిపిన సమావేశం కంటే ఎక్కువ మంది ఈ సమావేశానికి హాజరుకావడం విశేషంగా చెప్పవచ్చు. సత్తెనపల్లిలో జనవరి3వతేదీన జరిగిన సభకు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి హాజరుకాగా, ఈసమావేశానికి మాజీశాసనసభ్యులు మల్లాది విష్ణు హాజరయ్యారు.యామిని చంద్రబాబును పొగడగా,మల్లాది విష్ణు వై.యస్.జగన్‌ను పొగిడి,తాము అధికారంలోకి వస్తే బ్రాహ్మణులకు మేలు చేస్తామని తెలిపారు. బ్రాహ్మణులకు అడక్కుండానే తెలంగాణాలో కే.సి.ఆర్ చేస్తున్నారని టి.ఆర్.యస్.నేత వేణుగోపాలాచారి అన్నారు. ఈ సమాశం వల్ల వచ్చిన సమాన్య బ్రాహ్మణుడి ఏమి మిగిల్చింది అంటే శూన్యమే. సమావేశం సత్తెనపల్లిలో జరపండి అంటే నిద్రాహారాలు,వ్యప్రయాసలకోర్చిన సత్తెనపల్లి బ్రాహ్మణసంఘ అధ్యక్షులు రంగారావుకు మిగిలింది ఇంత మంది నాయకులు తమ సత్తెనపల్లికి వచ్చి వెళ్ళారనే తప్ప వారు మనకుగానీ,మన సంఘానికి ఏమిచేశారో తెలియనిస్థితి ఆ సత్తెనపల్లి కార్యవర్గంకు ఏర్పడింది. ఇందండి మనసభలు–సమావేశాలు. ఇది మనం సాధించాం అనేది చెప్పేందుకు లేదు. **మరో కొసమెరుపు:** ఈ సమావేశంలో తిరిగి అధ్యక్షులుగా జ్వాలాపురం శ్రీధర్ ఎన్నికైనట్లు ప్రకటన. ఈసమావేశానికి హాజరైన బ్రాహ్మణులకు అక్కడ ఎన్నిక జరిగిందనే తెలియదు. ఇదీ మనపరిస్థితి. ఇలాంటి వెన్నో జిమ్మిక్కులు జరుగుతాయి. బ్రాహ్మణుల సమస్యలపట్ల అవగాహన,కార్యాచరణ లేకపోతే ఇలా సభలు జరుగుతూనే ఉంటాయి.మనం మోసపోతూనే ఉంటాం.

అన్యాయం చేసినవాడు ఎదుటివాడి కళ్ళలోకి సూటిగా చూడలేడు.




# విశాఖ స్వామీజీ పై నోరుపారేసుకున్న మల్లెపూల జానకి (సాధినేని యామిని)




విశాఖ శ్రీశ్రీశ్రీస్వరూపానందేంద్ర స్వామిపై మన మల్లెపూల జానకి (ఒకప్పుడు సాధినేని యామిని చౌదరిగా ఇప్పుడు సాధినేని యామినీ శర్మగా) నోరుపారేసుకుంది. కారణం ఏమంటారా? వై.యస్.ఆర్.పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ ఇటీవల విశాఖవెళ్ళి చిన్నముషీవాడలోని విశాఖ శ్రీశారదాపీఠాధిపతిని కలిశారట. వై.యస్.జగన్మోహనరెడ్డిని ఆహ్వానించిన స్వామిజీ ఆయన్ను సాదరంగా ఆలింగనం చేసుకుని ముద్దులు పెట్టాడట. ఇది దారుణమని యామినిగారి అభ్యంతరం.ఒక స్వామిజి ఎవరినీ తాకనివ్వడు,కాళ్ళకు ఎవరిచేతులు పట్టి నమస్కరింప చేయడు,అలాంటది స్వరూపానందస్వామి ఆయనే జగన్‌ను ఆలింగనం చేయడమేమిటి? అని సాధినేని యామిని చౌదరిశర్మ ప్రశ్నించారు. దానికి స్వామిజీ కూడా సమాధాన మిచ్చారు. ఉత్తరాది రాష్ట్రాల్లో స్వామిజీలు అందరూ ప్రజలతో మమేకమవుతారని, తనకు ఇష్టమైన వారిని ఆలింగనం చేసుకోవడం సహజమని ఆయన సెలవిచ్చారు. మరి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఎండకడుతున్న స్వామిజీపై ఆమె మండిపడుతూ జగన్‌ను ఆలింగనం చేసుకోవడంతో ఆమె విమర్శాస్త్రాలు సంధించారు. ఈమె చౌదరి కాబట్టి స్వామిజీని ప్రశ్నించా రనుకుందామా? లేక బ్రాహ్మణజాతికి చెందినదైతే ఏ బ్రాహ్మడూ స్వామీజీలను ప్రశ్నించిన దాఖలాలు లేవు. మరి ఎవరు చెప్మా! సహజధోరణిలో ఆమె విమర్శించింది అనుకుందామా? మీరే చెప్పండి మహాశయా!


# ఆత్మీయంగా జరిగిన కార్పొరేషన్ పి.సిలసమావేశం






రాజమండ్రి బ్రాహ్మణ కార్పొరేషన్ పూర్వపు నియోజకవర్గ సమన్వకర్త మాదిరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనవరి 27వతేదీన రాష్ట్రంలోని 13.జిల్లాల బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గాల సమన్వయకర్తల సమా వేశం రాజమండ్రిలోని గాయత్రిపీఠంలో ఘనంగా జరిగింది. శ్రీనివాస్ ఒంటిచేత్తో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం.రాష్ట్రం నలుమూలల నియోజకవర్గాల నుండి కార్పొరేషన్ పూర్వపు సమన్వయకర్తలు విరివిగా విచ్చేయడం సమావేశానికి ఒక ఊపునిచ్చింది.పశ్చిమగోదావరి జిల్లా డి.సి సూరంపూడి కామేష్ హాజరైనవారందరికీ మెమొంటోలు అందజేశారు. ఈ సమావేశంలో పూర్వపు కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు మరియు మేనేజింగ్ డైరెక్టర్ చెంగవెల్లి వెంకట్ గార్ల సందేశాలు సెల్ ఫోన్‌ద్వారా అందరికీ తెలియపర్చడం సమావేశానికే హైలెట్. ఈ సమావేశ కన్వీనర్ మాదిరాజును పి.సిలు ప్రత్యేకంగా అభినందించారు,రానున్న ఎన్నికల్లో బ్రాహ్మణ ఓట్లతో తమసత్తా చూపాలని సమావేశం కోరుకున్నారు.సమావేశానికి రాజమండ్రి సి.ఇసి.నండూరి వెంకట రమణ అధ్యక్షత వహించారు.

# విశాఖ శారదా పీఠంలో అష్టబంధన కుంబాభిషేక మహోత్సవం




విశాఖ శారదాపీఠం వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 10వతేదీ నుండి 14వతేదీ వరకు అష్టబంధన మహా కుంభాభిషేకం శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రసరస్వతి స్వామిజీ పర్యవేక్షణతో జరుగనున్నాయి. 10వతేదీ ఉదయం. 8గంటలకు గణపతి పూజతో ప్రారంభమై కార్యసిద్ధి హోమం,శ్రీలక్ష్మీగణపతి హోమం,శ్రీమేధ దక్షిణామూర్తి హోమం,మాన్య సుఖతా మారుతి హోమం,షణ్ముఖ సుబ్రహ్మణ్య హోమం,రుద్రహోమం,10వతేది రాజాశ్యామలా యాగం మరియు వనదుర్గాయగం జరుగుతందని నిర్వాహకులు తెలిపారు.

## రామకోటయ్యకు పదవి



భారతీయజనతాపార్టీ నేత చెరువు రామకోటయ్య బి.జే.పికి రాజీనామచేసి ఇటీవల తెలుగుదేశంపార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరగానే వీరికి దేవాదాయ గరవ సలహాదారుగా నియామకం జరిగింది.

### తెలంగాణలోని ఒక జిల్లాకు పి.వి.నరసింహారావు పేరుపెట్టాలి




పి.వి.నరసింహారావు జిల్లా సాధన సమితిగా ఏర్పడి ఇటీవల తెలంగాణ ముఖ్య మంత్రి కే.సి.ఆర్‌కు విజ్ఞప్తి చేశారు. భారత ప్రధానిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన,తెలంగాణకు చెందిన స్వర్గీయ పి.వి. పేరుతో ఒక జిల్లాకు పేరుపెట్టాలని కోరారు. సమితి అధ్యక్షులు పి.మాధవరావు,రాంబాబు,రంగరాజు,జగదీష్ లు రాష్ట్రప్రభుత్వాన్నికోరారు. పి.వి. పేరుతో జిల్లా ఏర్పడేంత వరకు తాము విశ్రమించమని వారు తెలిపారు.

## తెలుదేశం పార్టీ తరుపున ఈ పదవులివ్వండి అని కోరిన ఆర్.బి.యఫ్,ఆర్.బి.యస్

జనవరి 6వతేదీన విజయవాడలో జరిగిన రాష్ట్రీయ బ్రాహ్మణ ఫోర్స్ మరియు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంయుక్తంగా జరిపి సమివేశంలో తెలుగు దేశం పార్టీ ఈ క్రింద పేర్కొన్న వారికి తగు నామినేటెడ్ పదవులివ్వాలని వారు తీర్మానం చేసి అధినాకత్వానికి పంపారట. వాటిలో ఒంగోలుకు చ చెందిన టి.వి.శ్రీరామమూర్తికి-యం.యల్.సి లేదా ఓడా చైర్మన్,కడపకు చెందిన కె.సాయినాథశర్మకు-చిత్తూరుజిల్లాకు చెందిన కామకోటి ప్రసాద్‌కు,విశాఖ జిల్లాకు చెందిన సాయి శ్రీనివాస్,డిన్‌బాబులకు,అనంతపురం జిల్లాకు చెందిన జ్వాలా పురం శ్రీకాంత్‌కు శాసనసభ సీట్లు కేటాయించాలని తీర్మానం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారట. ఇది పలు వాట్సాఫ్‌లలో వచ్చింది. ఇది ఫేక్ అని కొందరు. కాదు నిజమే నని మరికొందరు వాదిస్తున్నారు. ఇందులో నిజం ఇందులోని పేర్లు పేర్కొన్న వారికే తెలుసు.




శ్రీమాత్రేనమః

శ్లో॥ శ్రీసతీ శాంకరీ దేవీ
త్రింకోమలి పురస్థితా ।



ఉత్తమాంగ ప్రభా గౌరీ
భక్తకామ ఫలప్రదా ॥



## శ్రీచండీయాగ సహిత శ్రీలంకయాత్ర

స్వస్తిశ్రీ శ్రీచాన్ద్రమాన శ్రీవికారి నామ సం॥ చైత్ర బహుళ పంచమి బుధవారం అనగా
24-04-2019 నుండి 29-04-2019 సోమవారము వరకు
సంప్రదాయ భోజనవసతి సౌకర్యములతో అష్టాదశ పీఠములలో మొదటిదిగా విరాజిల్లుతున్న
శ్రీశాంకరీదేవి కొలువైనయున్న త్రింకోమలి పట్టణం (శ్రీలంకలో భాగమైన)
శ్రీమహాలక్ష్మీ సమేతంగా శ్రీమహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీసీతారాములుగా నడయాడిన
శ్రీలంకలోగల ముఖ్యమైన ప్రదేశముల సందర్శనయాత్ర

**ముఖ్యగమనిక:- 1. చెల్లుబాటులోవున్న పాస్‌పోర్ట్ వెంట తెచ్చుకోవలెను.2. పూర్తి వివరముల కొరకు వెంటనే సంప్రదించగలరు. 3. రానూపోనూ విమాన చార్జీలు మరియు వీసా చార్జీలు స్వయంగా తీసుకొన్నవారికి కొలంబో విమానాశ్రయం నుండి శ్రీలంకలోని ముఖ్యమైన ప్రదేశము సందర్శనయాత్ర భోజన-ఫలహార వసతి సౌకర్యములకు 6రోజులకు గాను రూ.24,000/-లు మాత్రమే.**

**నిర్వహణ:-శ్రీకూచిభొట్ల రామేశ్వరశాస్త్రి, సెల్: 9866521640.**
చిరునామా: ఇ.నెం.4-12-184/1,ప్లాట్ నెం.21,భాగ్యలత ఫేజ్-1,సాయినగర్ కాలని,వనస్థలిపురం,హైదరాబాద్-500070



# ఇదెక్కడి చోద్యం చంద్రబాబు!

## వావిలాల పేరుకు బదులు ఎన్టీఆర్ పేరు


సత్తెనపల్లె: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,మూడుసార్లు స్వతంత్ర అభ్యర్ధిగా గెలిచిన వావిలాల గోపాలకృష్ణయ్య పేరుతో ఉన్న సృతి చిహ్నాన్ని ఎన్టీఆర్ సృతివనంగా మార్చేందుకు యోచించడం తగదని పలువురు చంద్రబాబును కోరుతున్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు మీరిచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నిస్తున్నారు. బ్రాహ్మణ సంఘనేతలు ఈ అనుచిత చర్యను ఖండించాలి. సత్తెనపల్లెలో పోటాపోటీ సభలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమాఖ్యవారు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘం వారు ఈ విషయంలో ఐక్యంగా పోరాడాలి.వావిలాల వారి పేరు మార్చకుండా చూడాలి. ఇది చేతకాకపోతే మన రెండు సంఘాలు రద్దు చేసుకోవడం మంచిది. సాధారణ బ్రాహ్మణులు మిమ్మల్ని నమ్మరు. తస్మత్ జాగ్రత్త!

# సనాతన ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసియేషన్ విశాఖ శాఖ ప్రారంభం!




విశాఖపట్టణం: గత ఏడాది కాలంగా హైదరాబాద్‌లో విజయవంతంగా నడుస్తున్న బ్రాహ్మణ యువతి యువకుల ఔత్సాహిక వాణిజ్య వేత్తల సంఘం విశాఖపట్నం శాఖ జనవరి 20వతేదీన ప్రారంభమైంది. అమృత్ ముళ్ళపూడి నేతృత్వంలో తాళ్లూరి ఉమాశంకర్,పరిమి నాగేంద్రలు ఈ సంఘాన్ని నిర్వహిస్తున్నట్లు అమృత్ తెలియజేశారు. బ్రాహ్మణ యువతీయువకుల్లో స్వయం ఉపాధి పథకాల ద్వారా చిన్నచ్ని వ్యాపారాలు,పరిశ్రమలు,నిర్మాణాలు,ఇన్స్యూరెన్స్,వైద్యం, న్యాయవాదం, ఇంజనీరింగ్ వంటి రంగాల వృత్తి నిపుణులు ఈ సంఘంలో సభ్యులుగా ఉండి పరస్పరం తమ తమ వాణిజ్య తదితర అవసరాలను తమలో తామే పంచుకునేందుకు లక్ష్యంగా ఈ సంస్థ నడుస్తున్నట్లు అమృత ముళ్లపూడి తెలియజేశారు. విశాఖ నగరశాఖ కన్వీనర్‌గా విశాఖ సమాచారమ్ హిందీ పత్రిక విలేకరి కె.వి.శర్మ(7075408286) వ్యవహరిస్తారు. సభ్యులుగా చేరగోరువారు వీరిని సంప్రదించవలసిందిగా విశాఖ నగర శాఖ అధ్యక్షులు ఉమాశంకర్ తెలిపారు. ఈ సంఘం ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని బ్రాహ్మణ యువతకు చెందిన ఔత్సాహికులంతా ఈ సంఘం:లో సభ్యులుగా చేరి బలోపేతం చేయాలని ఆయన పిలుపుచిచ్చారు. ఈ సందర్భంగా సనాతన ఎంటర్‌ప్రెన్యూర్ అసోసియేషన్ డైరీని సభ్యులు విడుదల చేశారు.

## వికాస మంత్రాలు



## విర్రవీగువాడు... వెర్రివాడు



నేనే అనే పొగరుంటే మనం నాశనం అయిపోయినట్లే, తల పొగరు పోతేనే ముందుకు సాగి పోగలం.

- అహంకారంతో నిండిపోయిన వారు ఉన్నంత ఖాళీగా మరెవరూ ఉండరు.
- అహంకారులకు ఉండే ఓ మంచి లక్షణం:- వారు తమ గురించి తప్ప, ఇతరుల గురించి ఎక్కువగా మాట్లాడనే మాట్లాడరు.
- ఇతరులు మనలో చూడలేని లక్షణాన్ని,గొప్పతనాన్ని.. మనలో మనమే చూసుకోగలిగే కళే...అహంకారం అంటే! ఈ కళ అందరికీ సహజం గానే అబ్బుతుంది కదూ?
- స్వేచ్ఛను ప్రేమించడం అంటే ఇతరుల్ని ప్రేమించడం,అధికారాన్ని ప్రేమించడం అంటే..మనల్ని మనమే ప్రేమించుకోవడం.. అదే అహంకారం..

**మనస్సు నిర్మలంగా ఉండాలంటే మాట మధురంగా వుంటుంది.**

## వై.యస్.ఆర్ పార్టీ బ్రాహ్మణ అధ్యయన కమిటి శిఫారసులు

ఇటీవల వై.యస్.ఆర్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి 18మంది బ్రాహ్మణుల స్థితిగతులపై అధ్యయన కమిటీని ఏర్పాటు చేసి,బ్రాహ్మణ అభ్యున్నతికి అవసరమైన వివరాలు తెలమని కోరింది. కాగా ఈ కమిటీ కొన్ని సూచనలు తెలిపింది. వాటిలో ప్రతి ఏడాది కార్పొరేషన్‌కు రూ.200కోట్లు కేటయించాలని,ప్రస్తుతం కశ్యప క్రింద ఇస్తున్న రూ.వెయ్యిని రూ.3వేలకు పెంచాలని, అలాగే ఆశ్రమాల్లో ఉండేవారికి రూ.6వేలు నెలకు ఇవ్వాలని సూచించింది. భారతీ పథకం ద్వారా పదవతరగతి విద్యార్ధులకు కవలం 7వేలు నుండి 20వేలు ఇవ్వాలని,డిగ్రీవారికి ప్రస్తుతం ఇచ్చే రూ.20వేలు నుండి రూ.40వేలుకు పెంచాలని,విదేశీ విద్యకు రూ.10కోట్ల కార్పస్‌ఫండును ఏర్పాటు చేయాలని శిఫారసు చేశారు. విశాఖ,రాజమహేంద్రవరం, గుంటూరు,నెల్లూరు,కర్నూలు నగరాల్లో సాంఘీక సంక్షేమ హాస్టళ్ళ తరహాలో బ్రాహ్మణులకు హొస్టళ్ళను నిర్మించాలని, అర్చకులకు 65ఏళ్ళ పదవీ విరమణ వయసు తొలగింపు,2015 పేస్కేల్ లేని అర్చకులకు నెలకు రూ.15వేలు ఇవ్వాలని కమిటీ శిఫారసు చేసింది.

## ఘనంగా హైదరాబాద్‌లోజరిగిన మెగా ఎగ్జిబిషన్

అవధానుల నరసింహ ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు తయారుచేసిన వస్తువులను ఈ మెగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసి ఇటు వ్యాపారస్థులకు,అటు వినియోగదారులకు వినియోగపడేలా కృషిచేస్తున్నారు. జనవరి 20వతేదీన హైదరాబాద్‌లోని ప్రశాంతి నగర్ వెల్‌ఫేర్ స్ణొఐటి కమ్యూనిటీ హాలులో (రోడ్ నెం.3)లో ఘనంగా జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌కు విచ్చేసిన వారందరికీ 2019 క్యాలెండర్‌ను ఉచితంగా అందజేశారు. ఇక్కడ సంగీత విభావరి కార్యక్రమం కూడా నిర్వహించారు. 5నుండి 40శాతం వరకు వస్తువులపై డిస్కౌంట్ కూడా ఇవ్వబడింది.

## బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ద్వారా ప్రభుత్వం పేద బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని భారత బ్రాహ్మణ సంస్థాన్ కోరింది. జిల్లాలవారిగా స్థలాలు కేటాయించేలా కలెక్టర్లకు ఉత్తర్వులను జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది. అంబర్‌పేట లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థాన్ వ్యవస్థాపక అధ్యక్షులు గిరిప్రసాద్‌శర్మ,,శ్రీమతి దుర్గారాణి,నిరంజన్‌కుమార్ దేశాయ్ తదితరులు మాట్లాడారు. రాష్ట్రానికి చెందిన దివంగిత మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు పేరిట జిల్లాలవారిగా స్థలాలను కేటాయించి,పేద బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌ను అభ్యర్థించారు.

## బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ముగిసిన క్రీడా పోటీలు

నెల్లూరులో త్రిబులెస్ ఆధ్వర్యంలో మూడురోజులపాటు సర్వోదయ కళాశాల ప్రాంగణంలో క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్,కబడీ,మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. క్రికెట్,కబడీ పోటీలలో కావలి జట్టుపై నెల్లూరు టీం విజయం సాధించింది.ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

**సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా బ్రాహ్మణులనుచైతన్య పరచడమే 'యజ్ఞోపవీతం' లక్ష్యం !**

**యావత్ బ్రాహ్మణులకు విజ్ఞప్తి!** మీ ఊరిలో మీరు ఒక బ్రాహ్మణునిగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయండి. వాటి పరిష్కారానికి మార్గాలను మేము అధికార్ల ద్వారా పరిష్కరించేలా చూస్తాం. అన్నీ నిజాయితీగా తెలపాలి.మీ ఊరిలోని బ్రాహ్మణ నిర్వహించే కార్యక్రమాలను మీరు నేరుగా "**యజ్ఞోపవీతం**"కు ఫోటోతో పంపవచ్చు. ఉచితంగా ప్రచురిస్తాం.- ***సంపాదకులు.***

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.**
**జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన**
**వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**


# తిరుపతిలో వసతి కావాలంటే.......ఇలా చేయండి......!



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం. ఈ ఆలయం గురించి తెలియని వారు ఎవరూ ఉండరంటే అతి శయోక్తి లేదు. దేశవ్యాప్తంగానే కాదు. ప్రపంచవ్యాప్తంగా అంతటి గుర్తింపు పొందింది. ఈ ఆలయం. ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య రోజూ వేలల్లో ఉంటుంది. ఇక ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరిగినప్పుడు అయితే ఆ సంఖ్య లక్షల్లో ఉంటుంది. అయితే అంత మంది భక్తులు వచ్చినా చాలా మందికి అక్కడ వసతి లభించాలంటే చాలా కష్టంగా ఉంటుంది. రూమ్ దొరకాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ముందస్తుగా బుక్ చేసుకుంటేనే లేరంటే ఎవరిదైనా సిఫారసు లేఖ ఉంటేనో మాత్రమే అక్కడ గది సులభంగా దొరుకుతుంది. అయితే మరి అంత పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అనుగుణంగా గదులు లేవా...? అంటే..... అవును ఉంటాయి. కాకపోతే వాటి గురించి సరైన సమాచారం చాలా మందికి తెలియదు. ఈ క్రమంలోనే తిరుమలలో దొరికే గదలు, వసతి వివరాలను ఇప్పుడు తెలుసు కుందాం.

**మొత్తం గదులు 7 వేలు.....**

తిరుమలలో మొత్తం 7 వేల గదులు ఉన్నాయి. వీటిలో సుమారుగా 40 వేల మంది బస చేయవచ్చు. మరమ్మతులు, ఇతర టీటీడీ అవసరాల కోసం 500 గదులు కేటాయించారు. మిగిలిన గదుల్లో 30 వేల మంది వరకు బస చేయడానికి వీలుంటుంది. సాధారణ రోజుల్లో తిరుమలకు రోజూ 50 వేల నుంచి 70 వేల మంది వస్తుంటారు. ఇక వారాంతాలు, పర్వదినాలు, పండుగలు, సెలవు రోజులు, ఉత్సవాలు అయితే ఆ సంఖ్య లక్ష వరకు చేరుకుంటుంది. అయితే తిరుమల కొండకు వచ్చే భక్తులందరూ గదుల్లో ఉండాలని అనుకోరు. చాలా మంది పేదలు ఏం చేస్తారంటే నేరుగా కళ్యాణ కట్టకు వెళ్లి అక్కడే తలనీలాలు సమర్పి స్తారు. ఆ తరువాత పుష్కరిణిలో స్నానం చేసి నేరుగా బ్యాగులతో సహ వెళ్లి క్యూ లైన్లలో నిలబడతారు. అనంతరం దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం అయిపో తారు. ఈ క్రమంలో ఒక వేళ అర్ధ రాత్రి పూట దర్శనం చేసుకుని బయటకు వస్తే ఇక తెల్లవారే దాకా ఆరు బయటే తలకింద బ్యాగులు పెట్టుకొని పడుకుం టారు. ఆ తరువాత తెల్లవారగానే తిరుగు ముఖం పడతారు. కానీ మధ్య తరగతి వారు మాత్రం గదుల కోసం చూస్తారు. ఈ క్రమంలో చాలా మంది ముందస్తు బుకింగ్ చేసుకోరు. దీంతో నేరుగా తిరుమల కొండకు వచ్చి ఇబ్బందులు పడతారు. అలాంటి వారిని ఆసరాగా చేసుకొని దళారులు రెచ్చిపోతారు. డబ్బులు దండుకుని రూమ్‌లను ఇస్తారు. అయితే అలా ఇబ్బందులు పడకుండా చాలా సులభంగానే వసతి పొందవచ్చు. అదెలాగంటే......



**పీఏసీలు......**

తిరుమలలో ప్రస్తుతం ఉన్న వసతి గదులకు మించి నిర్మాణాలు చేపట్టరాదని రూల్స్ ఉన్నాయి. ఈ క్రమంలో రోజు రోజుకూ పెరుగుతున్న భక్తులకు గాను సరిపడే గదులను ఏర్పాటు చేసేందుకు టీటీడీకి అవకాశం లేకుండా పోయింది. అయినప్పటికి భక్తుల కోసం తిరుమలలో యాత్రికుల వసతి సముదాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి చాలా పెద్ద సంఖ్యలో భక్తులకు నీడనిస్తున్నాయి. తిరుమలలో మొత్తం నాలుగు పీఏసీ భవనాలు ఉన్నాయి. వీటిలో ఒకటి శ్రీ వారి సేవకులకు కేటాయించారు. మిగిలిన మూడింటిలో ఒకటి

మిగతా ప్రక్కపేజీలో. . .


# ఓం కాశీవిశాలక్ష్మి సనాతన నిత్యాన్న దాన సత్రము

**(ట్రస్ట్ నెం. 315/5/2018)**

ఇం.నె.బి13/196,దోబియాన్,సోనర్‌పుర,**వారణాశి-221001(ఉత్తరప్రదేశ్),సెల్:9440475051.**

**గమనిక:-మావద్ద నిత్యాన్నదానం కలదు. ఉదయం-10.30లోగా మీపేర్లు నమోదు చేసుకొని మధ్యాహ్నం 12.30లకు భోజనమురాగలరు. రాత్రి ఉపాహారం కలదు.యాత్రికులకు వసతి కలదు. నిత్య అన్నదానముకు ఎంత మొత్తమైన విరాళములు ఇవ్వవచ్చును. ఇచ్చట గదుల నిర్మాణం జరుగుతున్నది.రూ.లక్ష విరాళం ఇచ్చిన దాతకు సం॥కు 3నుండి 9రోజుల వసతి ఇవ్వబడును.ఈ ట్రస్టు పేరుతో చెక్కులు/డి.డి.లు లేదా ఆన్‌లైన్‌లో ఆంధ్రాబ్యాంకు యస్.బి.అకౌంట్ నెం.04851010016 2158,ఐ.యఫ్.యస్.సి ఏయన్‌డిబి0000485కు పంపవచ్చును.**

18వ పేజీ తరువాయి....



ప్రధాన కళ్యాణకట్ట ఎదురుగా ఉండగా, మరొకటి బస్టాండు ఎదురుగాను, ఇంకోటి సీ ఆర్‌ఓ సమీపం లోనూ ఉంది. మూడు పీఏసీల్లోని 20హాళ్లలో మరుగుదొడ్లు, స్నానపుగదులు, 5,500 లాకర్లు ఉన్నాయి. పీఏసీ÷2 లో కల్యాణకట్టతో పాటు అన్న ప్రసాదాల విరతణ చేస్తారు. గదులు లభించని భక్తులు తమ లగేజిని ఇక్కడి లాకర్లలో పెట్టుకుని దర్శనానికి వెళ తుంటారు. హాల్లోనే పడుకుంటారు. దాదాపు 20వేల మందికి పీఏసీల్లో వసతి ఉంది.

**పద్మావతి.......**

పద్మావతి ప్రాంతంలో వీఐపీల కోసం 620 గదులు ఉన్నాయి. అద్దెలు రోజుకి రూ.100 నుంచి రూ.6 వేల వరకు ఉంటాయి. ఈవో, జేఈవో, రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ఇతర ప్రభుత్వ అధికారులు సిఫారసు లేఖల ఆధారంగా ఈ గదులను కేటాయిస్తారు. సిఫారసులు లేఖలున్నవారు పద్మావతి విచారణ కార్యాలయాన్ని సంప్రదించాలి. ఇతర వివరాలకు 0877-2263731 నెంబరుకు ఫోన్ చేయవచ్చు.

టీబీ కౌంటర్‌లో సీఆర్‌వో కార్యాలయంలో భాగమైన టీ బీ కౌంటర్ వద్ద ప్రతిరోజు 200 గదులు కేటాయిస్తారు. ఇక్కడ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వాధికారులు, టీటీడీ పాలకమండలి సభ్యుల సిఫారసు లేఖల ఆధారనంగా భక్తుడి గుర్తింపు కార్డు తీసుకుని గదిని కేటాయిస్తారు. వివరాలకు:0877-2263518 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు.

**ఆన్‌లైన్‌లో......**

ఆన్‌లైన్‌లో నూ గదులను ముందుగానే బుక్ చేసుకునే సౌకర్యం ఉంది. రోజుకి 2 వేల గదులను 90 రోజుల ముందు భక్తుల కోసం టీటీడి ఇంటర్నెట్‌లో ఉంచుతుంది. అద్దెఎంత, ఏ వసతి సముదాయంలో ఉన్న గది వంటి వివరాలు ఇందులో ఉంటాయి. భక్తులు తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకుని క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా చెల్లింపుడలు చేసి కావలసిన గదిని కావలసిన రోజుకి ముందుగానే బుక్ చేసుకోవచ్చు. దర్శనం కోసం వచ్చిన భక్తులు సీ ఆర్ వో సమీపంలోని ఏఆర్‌పీ కౌంటర్‌లో ఉంటాయి. ఇందుకు గాను చూపించి గదిని తీసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో రూ.50 నుంచి రూ. 2 వేల వరకు గదులు అందుబాటులో ఉంటాయి. ఇందుకు గాను భక్తులు వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు: 8077 2263727 నంబర్‌కు ఫోన్ చేసి వివరా లను తెలుసుకోవచ్చు.

**నేరుగా కొండకు చేరుకుంటే.........**

ఆన్‌లైన్‌లో ముందుగా బుక్ చేసుకోకపోయినా, ఎటువంటి సిఫారసు లేకపోయినా తిరుమలలో గదులు పొందవచ్చు. సామాన్యుల కోసమే సీ ఆర్ వో, కౌస్తుభం, సన్నిధానం, ఎంబీసీ విచారణ కార్యాలయాల్లో ఈ గదులను కేటాయిస్తారు. గుర్తింపు కార్డు చూపితే చాలు. 24 గంటలూ ఈ కార్యాలయాలు అందుబాటులో ఉంటాయి. క్యూ ద్వారా ముందు వచ్చిన వారికి వచ్చినట్టు గదులను కేటాయిస్తారు. ముందుగా 24 గంటలకే పరిమితం చేసినా, భక్తుల విన్నపం మేరకు మరో 24 గంటలు అదే గదిని తిరిగి కేటాయిస్తారు. వివరాలకు 0877-2263572, 0877-2263523 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.


**యజ్ఞోపవీతం పత్రిక చందాదారులకు**
**"సాయిసన్నిధి"పత్రిక వార్షిక చందారూ.20/-లు**
**తగ్గింపు.అంటే కేవలం రూ.180/-మాత్రమే!**


# ప్రయాగ వచ్చేయాత్రికులలకు సదవకాశం!



**ప్రయాగ వచ్చే తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే యాత్రికులకు**
**తెలుగు సంప్రదాయం ప్రకారం అన్ని కార్యక్రమములు చేయబడును.**
**యాత్రికులు ఉండేందుకు తగు వసతి కలదు.**
**వీరు బ్రహ్మశ్రీ హరి జగన్నాధశాస్త్రి గారి కుమారులు**

బ్రహ్మశ్రీ లక్ష్మణశాస్త్రి,ప్రయాగశాస్త్ర పురోహితులు 110/115,బషిధరగంచ్,అల్హాబాద్-211006
సెల్: 9415026040/9415238615.



# గోవు ప్రాశస్త్యము

-శ్రీమేరికపూడి సీతాపతిరావు

**గత సంచిక తరువాయి. . .**

అన్ని దానాలనుమించినది గోదానమే. గొప్ప పుణ్యం చేసుకొన్న వాళు మాత్రమే గోలోక దర్శనం చేస్తారు. ఆ గోలోకంలోని చెట్లు మధురఫలాలనిస్తవి. దివ్య పుష్పాలుపూస్తవి. అవి దివ్యగంధాన్నిస్తవి. గోలోక భూమి మణిమయం. నదులలో బంగారు ఇసుక ఉంటుంది. అన్ని ఋతువులు ఒకేసారే కనువిందు చేస్తవి. నీటిలో బురద ఉండదు. నీళ్లలో పుట్టేపూలన్నీ శుభం కలిగించేవే. ఎర్రకలువల వనాలు, బంగారంతో మణులతో కూడిన దారులు అక్కడి జలాశయాలున్నీ బాల సూర్యుడి కాంతితో ప్రకాశిస్తవి. పూలపుప్పొడులు బంగారు వర్ణంతో ప్రకాశిస్తవి. బంగారు ఆవు పాలను గురించి ఇక్కడ ఒక విషయం తెలుసుకోవాలి. ఆవు దూడ తల్లి దగ్గర పాలు త్రాగుతున్నప్పుడే ఆవుపాలు పిండుకోవాలి. దూడను కట్టి వేసి పాలు పిండగూడదు. దూడ కుడిచి విడిచిన చన్నునుండి పాలు పిండుకోవాలి. అంటే దూడ త్రాగిన ఎంగిలి చన్ను నుంచి పాలు పిండుకోవాలి. చన్నులను కడిగే పద్ధతి లేదు. అంటే ఆవు పాలకు ఉచ్ఛిష్టము -ఎంగిలి-అనుదోషములేదు. ఎద్దు దానం చేసినా పుణ్యము,ఐశ్వర్యము దక్కుతవి.



గోమాత సర్వదేవతల నిలయం అనడానికి ఒక నిదర్శనం ఈపురాతనమైన బంగారు గోమాత. (ఉడిపి - కర్ణాటక.)

**" నాకీర్తయిత్వాగా: సుప్యాత్:తాసాం సంస్మృత్యచోత్పతేత్**
**సాయంప్రాతర్నమ స్యేచ్ఛగాస్తత: పుష్టిమాప్నుయాత్"**

ఆవును స్తోత్రం చేయకుండా నిద్రపోగూడదు. ఉదయం ఆవును స్తోత్రం చేసి మాత్రమే నిద్ర నుండి లేవవలెను. ఉదయ సాయంకాలాలు ఆవును స్తోత్రం చేస్తే సర్వసంపదలు కలుగుతవి. పొరపాటున గూడ ఆవు మాంసం తినగూడదు. పొరపాటున గూడా ఆవును అవమానపరచగూడదు.

***అనిష్టం స్వప్నమాలక్ష్య గాంనర: సంప్రకీర్తయేత్***
***గోమయేనసదాస్నాయాత్ కరిషే చాపి సంవిశేత్***

కలల్లో భయంకరమైనవి కన్పించినా చెడ్డకలలు వచ్చినా ఆవును స్తోత్రం చేయాలి. ఎల్లప్పుడూ గోమయంతో స్నానం చేయాలి. ఇప్పుడు గోమయంతో చేసిన సబ్బులు వస్తున్నవి. గోమయాన్ని సేవించాలి. ఆవు నేతితోనే హోమం చేయాలి. ఆవు నేయి తినాలి. ఆవు నేయి దానం చేయాలి.

ఎప్పుడూ ఆవులు నాయందే ఉండుగాక. ఎల్లప్పుడూ నేను ఆవులనే చూస్తాను. ఎప్పుడూ ఆవులు నన్ను చూస్తుండుగాక. ఆవులుమావి. మేము ఆవులకు సంబంధించిన వాళ్లము అని భావించాలి.

***"గావైపశ్యామ్యహంనిత్యం గావ: పశ్యంతమాంసదా***
***గోహ్యస్మాకం వయం తాసాం యతో గావస్తతోవయం"***


ఒకప్పుడు ఆవులు తమకు శ్రేష్ఠత్వం కలగాలని లక్షసంవత్సరాలు తపస్సు చేసి తమ కోర్కెనెరవేర్చుకొన్నవి. ఇది 79వ అధ్యాయంలో ఉన్నది. అన్ని దక్షిణలలో కి తామే ఉత్తమ దక్షిణ కావాలని ఏ దోషము తమకు అంట గూడదని ఆవులు తపస్సు చేసినవి. ఆవు పేడతో స్నానం చేసిన వారు ఎప్పుడూ పవిత్రులు కావాలని మానవులకు దేవతలకు గూడా గోమయం పవిత్రమైనది కావాలని అవి తపస్సు చేసినవి. బ్రహ్మ వాటికి కోరిన వరమిచ్చాడు. ఉదయాన్నే ఆవులను నమస్కరించేవాడు పుష్టి పొందుతాడు. వాటి తపస్సు చేతనే అవి పవిత్రమైనవి అన్నిటిని మించినవి అయినవి.

***సర్వభూతానం సమతిష్ఠన్తిమూర్ధని"***

ఆవులు అన్ని జీవులకు మూర్ధస్థానమైనవి ఉన్నతమైనవి. ఇక ఏరంగు ఆవును దానమిస్తే ఏ ఫలితం కలుగుతుందో ఈ అధ్యాయం వివరిస్తుంది. చెప్పిన ఆవులన్నిటిని దూడతో పాటుగా ఇవ్వాలి. అవి పాడివై ఉండాలి.వాటి మీద వస్త్రం కప్పి దానమివ్వాలి. కపిల ధేనువును దానమిస్తే బ్రహ్మలోక ప్రాప్తి కలుగుతుంది. లోహిత వర్ణం-ఎర్రని రంగు- ఆవును దానం చేస్తే సూర్యలోక ప్రాప్తి కలుగుతుంది. శబలవర్ణపుదానిని దానం చేస్తే సొమలోక ప్రాప్తి చంద్రలోక ప్రాప్తి కలుగుతుంది. శబల అంటే పలు వన్నెలు గల ఆవు. తెల్లని ఆవునిస్తే ఇంద్రలోక ప్రాప్తి. నల్లటి ఆవునిస్తే అగ్నిలోక ప్రాప్తి. ధూమవర్ణం-పొగరంగు.ఆవునిస్తే యామ్యలోకప్రాప్తి పాలనురుగు వంటి తెల్లని ఆవును దానమిస్తే వారణలోక ప్రాప్తి వాతరేణు వర్ణం-గాలి రేణువుల వంటి రంగు ఆవును దానమిస్తే వాయులోక ప్రాప్తి. బంగారువర్ణము. అదే రంగుకళ్లున్న ఆవును దానమిస్తే

*మిగతా ప్రక్క పేజీలో. . .*

*20వ పేజీ తరువాయి...*



పూణేలోని జగన్నాథ్ దేవాలయంలో నిత్యం పఠించే శ్రీవిష్ణుసహస్రనామావళి కార్యక్రమంలో ఈ ఆవు నిత్యం అక్కడికి వెళ్ళి శ్రద్ధగా విని వెళ్ళిపోతుంది.

కుబేరలోక ప్రాప్తి. పలాల ధూమ వర్ణమున్న ఆవును దానమిస్తే పితృలోక ప్రాప్తి తాబేలు రంగు–పీవరం –ఆవును దానమిస్తే వైశ్వదేవలోక ప్రాప్తి. గౌరవర్ణం–తెల్లని – ఆవును దానమిస్తే వసువులలోక ప్రాప్తి. పాండుకంబలవర్ణం–తెల్లగొంగళి రంగు ఆవును దానమిస్తే మరుత్తులలోక ప్రాప్తి.మంచి వయస్సులో నున్న చక్కని అవయవయములున్న **"వయోపపనన్నం లీలాంగం"** ఆవును దానమిస్తే గంధర్వాప్సరసలలోక ప్రాప్తి.ఆవు ఏ రంగులో ఉన్నదో దూడకూడా ఆ రంగులో ఉండాలి. అయితే ఇది సాధ్యమయేపని కాదు. అవకాశం కుదిరితే ఆ రంగు ఆవును దానమీయవచ్చు. ఎద్దును దానం చేస్తే ప్రజాపతిలోక ప్రాప్తి గోదానం చేసినవారు. అర్కవర్ణం –తెల్లని– విమానంలో మేఘమండలం భేరించుకొని దివ్యలోకం చేరుతారు.

పర్వతాలు ప్రకాశిస్తవి. గొప్పపుణ్యాత్ములలోకంచేరతారు. దీని అధిపతిపూష.

**"ద్రుహ్యేన్న మనసావాపి గోషునిత్యం సుఖప్రద:"**
**అర్చయేత సదాచైవ నమస్కారైశ్చపూజయేత్**

మనసులో కూడా ఆవులకు ద్రోహంతలపెట్టగూడదు. ఎప్పుడూ వాటి పూజచేయాలి. నమస్కరించాలి.

*'త్ర్యహముష్ణంపిబేన్మూత్రంత్ర్యహముష్ణంపిబేత్పయ:"*
*గవాముష్ణంపయ: పీత్వాత్ర్యహముష్ణం ఘృతంపిబేత్ పయ:*

మూడేసి దినాలు వెచ్చని పంచితము, వెచ్చనిపాలు, వెచ్చని నేయి త్రాగలి . మూడేసి దినాలు వాయు భక్షణ చేయాలి. పాపాలన్నీ వదిలిపోతవి.

**యత్ పవిత్రం పవిత్రాణంతద్ఘృతం శిరసావహేత్**
**ఘృతేనజుహుయాదగ్నిం, ఘృతేనస్వస్తివాచయేత్.**

అత్యంత పవిత్రమైన ఆవునేతిని శిరసున ధరించాలి. ఆవు నేతిలో అగ్ని లో వ్రేల్చాలి. ఆవునేతిలో స్వస్తిపలకాలి.

**"ఘృతంప్రాశేద్, ఘృతం దద్యాత్గవాంపుష్టింతథాశ్నుతే"**

ఆవునేతిని త్రాగిలి. ఆవునేతిని ఇవ్వాలి. దీనివలన ఆవులకుబలం చేకూరుతుంది.

***గావ:పవిత్రా:పుణ్యాశ్చపావనంపరమంమహత్***
***తాశ్చదత్వాద్విజాతి భ్యోనర:స్వర్గముపాశ్నుతే"***

ఆవులు పవిత్రమైనవి. పుణ్య ప్రదమైనవిపావనమైనవి. బ్రాహ్మణులకు వాటినిచ్చి మానవుడు స్వర్గాన్ని పొందుతున్నాడు. ఒక బ్రాహ్మణుడు మరొక బ్రాహ్మణునికివ్వాలి.

**"గవాంమధ్యేశుచిర్భూత్వా గోమతీంమనసాజపేత్**
**పూతాబిరద్భి రాచమ్యశుచిర్భవతి నిర్మల:**

ఆవుల మధ్య శుచియైస్వచ్ఛమైన నీటితో ఆచమించి గోమతిని మనసులో జపించిన నిర్మలుడవుతాడు. అగ్నులమధ్య, ఆలమంద మధ్యబ్రాహ్మణుల సదస్సులో గురువు శిష్యులకు వేదం బోధించాలి.

మూడు దినాలుపవాసం చేస్తే కోరిన కోరికలన్నీ తీరతవి. 82 వ అధ్యాయంలో లక్ష్మీదేవి ప్రార్థన చేస్తే గోవులు ఆమెను తమ గోమయంలో పంచితంలోను ఉండమనివరం ఇచ్చినవిషయమున్నది.

ఒకప్పుడు లక్ష్మీదేవి దివ్య సుందర రూపంలో ఆవుల దగ్గరకు వచ్చింది. అవి నీవు ఎవరవు ఎక్కడికి వెళ్తున్నావని అడిగితే ఆమె నన్ను రాక్షసులు వదలి వేశారు. దేవతలు స్వీకరించారు. మీ దగ్గర స్థానం కోరుతున్నా నన్నది. ఆవులు నీవు చపల చిత్తవు ఒక చోటు స్థిరంగా ఉండవు. మేము దివ్య దేహులము నీకు మా దగ్గర లేక పోయినా మాకొచ్చిన నష్టం లేదన్నవి. లక్ష్మి నాకు మీరు స్థానమివ్వండి అని ప్రార్థిస్తే ఆవులు గోమయంలో మా పంచితంలో ఉండమన్నవి. లక్ష్మి సంతోషంగా అంగీకరి చింది. అప్పటి నుంచి కొన్ని శుభాలలో దేవ కార్యాల్లో గోమయ వినియోగం ప్రారంభమైంది.

బ్రహ్మదేవుడు ఇంద్రుడికి గోవుల గోలోక ప్రశస్తిని వివరించుట. ఇది 83 వ అధ్యాయంలోనిది. ఆవు నేయి.ఆవుపాలు, ఆవు పెరుగు ఉంటేగాని ఋషుల యజ్ఞాలు సంపన్నం కాదు. ఋషులు గోపోషకులు. యజ్ఞానికి ఆవులుమూలమంటారు. **"దానానామపి సర్వేషాంగోదానం ప్రశస్యతే"**. అన్ని దానాల్లో కి గోదానం ప్రశస్తమైనది. కారణం ఆవులు శ్రేష్ఠమైనవి పవిత్రమైనవి పావనమైనవి.

ఇంకా వచ్చే సంచికలో ...

**ఆయుధాల కంటే స్వార్థం, కపటం, కల్మషం, అసూయ, ద్వేషం, అహంకారం వంటివి మరింత ప్రమాదకరమైనవి.**

# ఉపనిషత్ కథలు: నారద-సనత్కుమారులు

*గత సంచిక తరువాయి...*

**విషయం గురించి తెలుసుకున్నప్పుడు మాత్రం దాన్ని గురించి వివరంగా వర్ణించి చెప్ప గలరు. అంటే, బాగా తెలుసుకోవడం అనేది సత్యం కంటే గొప్పది. విజ్ఞానం సత్యం కంటే గొప్పది కనుక విజ్ఞానం గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అందుకు బలమైన కోరిక ఉండాలి”** అన్నాడు.

సనత్కుమారుడు చెప్పింది విని నారదుడు: **“స్వామీ! మీరు చెప్పిన ఆ విజ్ఞానం గురించి కూడా తమ ద్వారా వినాలని అనుకుం టున్నాను”** అన్నాడు.



సనత్కుమారుడు చెప్తున్నాడు: **“ నారదా! గురువుద్వారా విన్న విషయాన్ని మననం చెయ్యాలి. మననం అంటే తెల్సుకోవాలి అనుకున్న విషయం గురించి ధ్యానిస్తూ ఉండడం. దాన్ని గురించి చర్చించుకోవడం, ఆసక్తి చూపించడం కూడా మననం కిందకి వస్తాయి. ధ్యానం, తర్కం, ఆసక్తి ఈ మూడు కలిసి మననం అంటారు. ఏ విషయన్నైనా మననం చేసి విజ్ఞానాన్ని పొందాలి** అన్నాడు.

అది విని నారదుడు స్వామీ! మనన స్వరూపాన్ని తెలుసుకోవాలనుకుంటున్నాను అన్నాడు.

**సనత్కుమారుడు: నారదా! ఒక విషయం గురించి మననం చెయ్యాలంటే దాని యందు శ్రద్ధ ఉండాలి. గురువు చెప్పిన విషయాల మీద, శాస్త్రాల్లో, చెప్పిన విషయం మీద నమ్మకం ఉండాలి. అటువంటి నమ్మకం కలిగి ఉండడమే శ్రద్ధ. మనిషి ఎప్పుడు శ్రద్ధ కలిగి ఉంటాడో అప్పుడే మననం చెయ్యగలుగుతాడు. కనుక, ముందు నువ్వు శ్రద్ధని గురించి తెలుసుకోవాలి”** అన్నాడు.

అది విని **నారదుడు “ స్వామీ! నేను శ్రద్ధను గురించి తెలుసుకోవాలని అనుకుంటున్నాను. దయచేసి మీరు నాకు తెలియచెయ్యండి!** అని అడిగాడు.

**సనత్కుమారుడు** చెప్తున్నాడు: **నారదా! మనిషికి శ్రద్ధ ఉండాలంటే గురు శుశ్రూష మొదలైన విషయాల్లో నిష్ఠ ఉండాలి. నిష్ఠ కలిగిన వాళ్ళకి శ్రద్ధ ఉంటుంది. ఎవరు బ్రహ్మ విద్యను తెలుసుకోవడంలో నిష్ఠ కలిగి ఉంటాడో అతడే జగత్తు యొక్క రూపాన్ని మననం చెయ్యడంలో శ్రద్ధ కలిగి ఉంటాడు. కాబట్టి నారదా! నువ్వు నిష్ఠ గురించి తెలుసుకోవాలి.”**

**నారదుడు:** దేవా! నాకు నిష్ఠ గురించి కూడా ఉపదేశించండి అన్నాడు.

**నారదా! నిష్ఠతో సేవించాలి అంటే కృతి ఉండాలి. కృతి అంటే కర్మ. అంటే మామూలు పని కాదు. ఇంద్రియ నిగ్రహం కలిగి చిత్తైకాగ్రతతో చేసే వ్రతం అని చెప్పవచ్చు ఏదైనా ఒక పనిని కొంత చేస్తే తప్ప దాని మీద నిష్ఠ ఏర్పడదు. కనుక, నిష్ఠకు క్రియ అవసరం కనుక నువ్వు కృతిని గురించి బాగా తెలుసుకో!**

సత్యానికి విజ్ఞానం, విజ్ఞానానికి మననం, మననానికి శ్రద్ధ శ్రద్ధకు నిష్ఠ, నిష్ఠకు కృతి వరుసగా కారణాలుగా ఉన్నాయని గ్రహించాలి . అంటే ఉపాసకుడు ఆత్మదర్శనానికి కృతి నుంచి మొదలుపెట్టి క్రమంగా సత్యాన్ని దర్శించాలి.

నారదా! మనిషి మానసికంగాను, శారీరకంగాను, సుఖంగా ఉన్నప్పుడే ఏ పనైనా చెయ్యగలుగుతాడు. సుఖంగా లేనప్పుడు ఏదీ చెయ్యలేడు. కనుక నీకు సుఖాన్ని గురించి, సంతోషాన్ని గురించి కోరిక ఉండాలి. నిజానికి ఏది భూమమో అదేసుఖానికి కారణం. అల్పత్వంలో సుఖం, సంతోషం ఉండవు. భూమాన్నే మహత్తు అనవచ్చు. అనంత్త్వం అనేదాన్ని అన్నింటికంటే గొప్పదని, పరిమితి లేనిదనీ భూమానికి పర్యాయ పదాలుగా చెప్తున్నారు. భూమా ఏవ సుఖం ఈ భూమమే సుఖం కాబట్టి నువ్వు దీన్ని గురించి తెలుసుకోవాలి అన్నాడు.

నారదుడు భూమాన్ని గురించి తెలియచెయ్యమని సనత్కుమారుణ్ణి అడిగాడు: నారదా! ఈ భూమత్వంలో ద్రష్ట దేన్నీ చూడడు. అతడికి చూసేందుకు ఏదీ ఉండదు. ఇతరమైన దానిని దేన్నీ వినడు . అతడికి వినడానికి ఏదీ ఉండదు. ఇతరమైనదాన్ని దేన్నీ తెలుసుకోడు. తెలుసుకో తగినది ఏదీ ఉండదు. ఏదైనా చూస్తున్నాడు. వింటున్నాడు. తెలుసుకుంటున్నాడు అంటే అతి అల్పత్వమే అవుతుంది. భూమం అంటే అమృతం. అల్పత్వం అంటే మృతస్వభావం కలది అని అర్థం.

నారదుడు అడుగుతున్నాడు దేవా! ఈ భూమమనేది దేనియందు ప్రతిష్ఠితమై ఉంది? దీనికి ఆధారం ఏది? అని. దానికి సనత్కుమారుడు: భూమం అనేది తన మహిమలో తనే ప్రతిష్ఠితమై ఉంది. అంటే, అది దేనినీ ఆశ్రయించి ఉ

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**మనసులో ఒకటి, పైకి మాట్లాడేది మరొకటి. అందుకే మనిషి మనిషికీ మధ్య విభేదాలొస్తున్నాయి.**

22వ పేజీ తరువాయి. . .



ఒడదు. దానికి అదే ఆశ్రయం. ఒక పదార్థం వేరొక పదార్థం మీద ఆధారపడి ఉన్నప్పుడు అది గొప్పది కాదు.

**"అనతంత్త్వం, మహిమ, భూమం అనే విపదార్థాలు కావు. అది అనంతం కనుక అనంతత్త్వం మీదనే ఆధారపడుతుంది. తనలో తనే ప్రతిష్ఠితమైన భూమమే గొప్పది. ఇది నా ఉద్దేశ్యం!**

ఈ సమస్త ప్రపంచం బ్రహ్మ స్వరూపమై ఉంది. నారదా! కర్తృత్వము మొదలైన విలక్షణమైన నిరుపాధిక ప్రత్యగాత్మ స్వరూపమే వ్యాపించి ఉంది. ఈ సమస్త ప్రపంచానికి పైన కింద, తూర్పు పడమర, ఉత్తర దక్షిణాల్లో వ్యాపించి ఉంది. ఈ ప్రపంచం మొత్తం బ్రహ్మ స్వరూపమే అని ఉపాసన చేసేవాడు నిరుపాధికాత్మ స్వరూపాన్ని భావన చేస్తూ, మనన నిధి ధ్యాసలు చేస్తూ ధృడాపరోక్ష జ్ఞాన నిష్ఠలు కలిగి జీవన్ముక్తుడై, ఆత్మలోనే జీవిస్తూ ఆత్మానం దాన్ని పొందుతున్నాడు. ఇతడికి రోగాలు, దు:ఖాలు ఉండవు. మృత్యువు ఉండదు. ఇతడికి ఏ అనర్థమూ లేని నివృత్తిపూర్యమైన అతిశయించిన ఆనందం ప్రాప్తిస్తుంది.

## అవధాన అమృతాన్ని శ్రోతలకు చిలికించిన ఆంధ్రుడు గర్వపడే అమెరికా యువకుడు!






**అ**వధానం అంటే ఆమడదూరం వెళ్ళే ఈరోజుల్లో .... 18ఏళ్ళ అమెరికా యువకుడు అష్టావధానం రవీంద్ర భారతిలో నిర్వహించడం,ఆ సభాస్థలి అంతా సాహితీ ప్రియులతో నిండిపోవడం ఆశ్చర్యం.విశేషం. వృత్తిరీత్యా ఆ యువకుని తల్లిదండ్రులు తెలుగువారైనందున అమెరికాలో చదువుతోపాటు తెలుగు పద్యాలు వ్రాయడం,అష్టావధాన ప్రక్రియను నేర్పించారు. అమెరికాలో పలు అష్టావధానాలు నిర్వహించి ప్రశంసలు నొందారు. స్వంతగడ్డపై అష్టాధానాన్ని నిర్వహించాలన్న తృష్ణను **"దర్శనమ్"**పత్రిక శర్మగారి ఔదార్యంతో ఘనంగా నిర్వహించారు. జనవరి 16వతేదీ కనుమ పండుగరోజు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఈ అష్టావధాన కార్యక్రమం జరిగింది. 18ఏళ్ళ యువకుడిపేరు గన్నవరం లలిత్ ఆదిత్య. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గల హ్యూస్టన్‌లో ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ డిగ్రీ చదువుతున్న ఈ ఆ యువకుడు సంస్కృతాంధ్రాలలోని వేద పురాణేతిహాస దర్శన కావ్యాదులలోని విషయాలను ఉదహరిస్తూ ఉద్దండ పండితునివలె అవధానం నిర్వహించడం చారిత్రాత్మక విషయం. ఈ అష్టావధాన కార్యమమునకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,విశ్రాంత ఐఏయస్ అధికారి డా॥కె.వి.రమణాచారి,ఇతర అతిధులు జ్యోతి ప్రకాశనం చేయగా,సభాధ్యక్షులుగా మహామహోపాధ్యాయ,సంస్కృతాంధ్ర శతావధాని,సంస్కృతాంతరంగులు డా॥దోర్బాల ప్రభాకరశర్మ అనర్గళంగా సంస్కృతోపన్యాసంతో సభను ప్రారంభించారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినిమా నటులు,సినీ మాటల రచయిత తనికెళ్ల భరణి మాట్లాడుతూ తెలుగుభాష ఇక బతకలు అన్నవారికి ఈ అష్టావధానమే సమాధానమని అలితాదిత్య బా ఆదిశేషుడని తన ఆశీస్సులు అందజేశారు.గౌరవ అతిధి,ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి వనం జ్వాలా నరసింహారావు మాట్లాడుచూ ఇంత చ్ని వయసుసలోనే అద్భుతాలు చేస్తున్న యువ అవధాని ప్రతిభ అత్యంత ప్రశంసనీయమని అన్నారు. దర్శనం పత్రిక సంపాదకులు మురుమాముల వెంకట రమణశర్మ మాట్లాడుతూ పద్యాలు రాయడమే కష్టమని,అలాంటిది 16మంది హేమాహేమీలైన పండితులను మెప్పించేలా అష్టావధానం చేయడం గొప్ప విశేషమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అష్టావధాని డా॥ అయాచితం నటేశ్వరశర్మ శతావధాని డా॥ జి.యం.రామశర్మ,తదితరులు హాజరయ్యారు. చాలారోజుల తర్వాత ఒక సాహిత్య కార్యక్రమం అదీ అష్టావధాన కార్యక్రమం జరగడం, ఈకార్యక్రమానికి కిక్కిరిసిన సాహితీ అభిమానలు హాజరుకావడం గొప్ప విశేషం. **(దర్శనం సౌజన్యంతో)**

**జీవితం ఒక సవాలు వంటిది. దాన్ని స్వీకరించినవారే విజయాన్ని వరించగలుగుతారు.**

# వ్యక్తిత్వ వికాసం : రాక్‌ఫెల్లర్

అమెరికాలో అత్యంత సంపన్నుడైయ జాన్ డి. రాక్ ఫెల్లర్ విరాజిల్లాడు.

ఆయన 1839 జూన్ 8వ తేదీన జన్మించాడు.

ఆయన దాదాపు 150 ఏళ్ళ క్రితం, వారానికి 25 మిలయన్ డాలర్ల ( నేటి విలువ ప్రకారం 125 కోట్ల రూపాయలు) చొప్పున ధనం ఆర్జించాడు.

ఇంకా ఇంకా ఆర్జించాలన్నదే అప్పుడు ఆయన జీవిత ధ్యేయంగా ఉండేదే తప్ప, లేమిలో ఉన్న వారికి కొద్దోగొప్పో ఆర్థిక సహాయం అందిచాలన్న సద్గుణం ఆయనలో మృగ్యం.

తన 53వ ఏట రాక్‌ఫెల్లర్ రుగ్మతకు గురయ్యాడు. ఆ స్థితిలో బిస్కెట్, పాలు తప్ప ఆయన ఏమి తినలేక పోయేవాడు.

తల వెంట్రుకలన్నీ రాలిపోయాయి. ఆ పరిస్థితిలోనే ఆయన స్వామి వివేకానందుడు కలుసుకోవడం జరిగింది. ఆ సమావేశం రాక్ ఫెల్లర్ జీవితంలో గొప్ప మలుపుగా పరిణమించింది. స్వామీజీని కలుసుకొన్న తరువాత, అంతవరకు ధనార్జనలో మాత్రమే తనను నిమగ్నం చేసుకున్న ఆయన, సత్కార్యాలకు ధనం వెచ్చించే వ్యక్తిగా పరివర్తన చెందాడు.

అనేక ధార్మిక కార్యాలకు తన ధనాన్ని మరో ఆలోచన చేయకుండా విరివిగా ఇవ్వనారంభించాడు. అప్పటి నుండి అందరూ ఆశ్చర్యపడే రీతిలో ఆయన దేహారోగ్యం క్రమక్రమంగా బాగా మెరుగుపడసాగింది.

బాగా తినసాగాడు, ఆనందమయ జీవితం గడపసాగాడు.

రాక్ ఫెల్లర్ జీవిత చరిత్రను రచించన వ్యక్తి ఇలా వ్యాఖ్యానించడం గమనార్హం:**" ఆయన నుండి ఉపకారాలు పొందిన వారి ప్రేమాభిమానాలు, కృతజ్ఞతాపూర్వక శుభాకాంక్షలు సంజీవనిలా ఆయన మీద ప్రభావం చూపించాయి. అదే ఆయన ఆరోగ్యవంతుడు అవడానికి కారణం".**

రాక్‌ఫెల్లర్ 1939 మే 23 వతేదీ ఈ లోకం నుండి నిష్క్రమించారు.

# ఘనంగా జరిగిన కుర్తాళంలో శ్రీసిద్ధేశ్వరానంద భారతి స్వామివారికి సహస్ర చంద్రదర్శనం




కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరనంద భారతి స్వామివాకి సహస్ర చంద్ర దర్శన మహొత్సవాలు కుర్లాళం సాద్దేశ్వరీ పీఠంలో జనవరి 18వతేదీ నుండి 24వతేదీ వరకు ఘనంగా జరిగాయి. కుర్తాళంలోని శ్రీసిద్ధేశ్వరీ పీఠం సనాతన వేద ధర్మరక్షణ కోసం సర్వమానవ శ్రేయస్సు కోసం సిద్ధాశ్రమ యోగు ఆజ్ఞననుసరించి సిద్ధమహనీయుడు,హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ శివచిదానంద సరస్వతి స్వామివారు (మౌనస్వామి) 102ఏళ్ల క్రితం ఈ పీఠాన్ని స్థాపించారు. గొప్ప సాహితీవేత్త డాక్టర్ ప్రసాదరాయ కులపతి ఈ మఠానికి 2002లో పీఠాధిపతి అయ్యారు. ఆయన యోగిగా,తపశ్శక్తి సంపన్నుడు,కాళీ కాలభైరవుల అనుగ్రహ పాత్రుడు, సాహితీ శిఖరం,కులపతిగా దేశవిదేశాల్లో కీర్తిప్రతిష్ఠలను సొంతం చేసుకొని కుర్తాళపీఠం ఖ్యాతిని ప్రపంచవ్యాపితం చేశారు.ఏడు రోజులపాటు స్వామివారికి సహస్ర చంద్రదర్శణం కార్యమం జరిగింది. దేశ,విదేశాలనుండి పలువురు స్వామివారి శిష్యులు హాజరుకాగా, మన తెలుగు వారు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.స్వామివారికి జరుగుతున్న కార్యక్రమాలు రెండూ చాలవన్నట్లుగా కన్నుల పండుగలా జరిగిందని తిలకించినవారు ఆనందపరవసులయ్యారు.




ఉచిత రామకోటి పుస్తకాల
కొరకు:-
శ్రీగుంటూరు
కోటేశ్వరరావు,హైదరాబాద్
సెల్: 9849952347ను
సంప్రదించవచ్చు.

# సాధన ఆవశ్యకత ...

ఒక రోజు విఖ్యాత చిత్రకారుడు పికాసో బజారులో వెళుతూ ఉన్నాడు. పికాసో ను గుర్తుపట్టిన ఒక యువతి సంతోషంతో ఆయన దగ్గరకు వెళ్ళి పలకరించి, ఏదైనా చిన్న పేయింటింగ్ ఇవ్వమని అభ్యర్ధించింది. బజారులో పేయింటింగ్ ఎలా చిత్రిస్తారు? మరోసారి కలిసినపుడు తప్పక చిత్రాన్ని వేసి ఇస్తాను అన్నా కూడా ఆ యువతి మొండిగా మారాం చేసే ఒకరికి ఒక పేపర్ అప్పటి కప్పుడు చిత్రాన్ని చిత్రించి ఇచ్చేశాడు. ఇస్తూ ఇస్తూ.....నవ్వుతూ అన్నాడు దీని విలువ మిలియన్ డాలర్లు .జాగ్రత్తగా కాపాడుకో. ఆ యువతి ఆశ్చర్యంగా పేయింటింగ్ వంక చూస్తూ ఉండి పోయింది.

మరుసటి రోజు ప్రముఖ చిత్రకారుల చిత్రాలు అమ్మే వ్యక్తిని కలిసి ఈ పికాసో చిత్రాన్ని అమ్మితే ఎంత ధరకు అమ్ముడు పోతుందని వాకబు చేసింది. ఆయన కూడా పికాసో చెప్పినట్లే చెప్పేసరికి నోటమాట రాక మళ్ళీ పికాసో గారిని కలవడానికి వెళ్ళింది. పికాసొని కలిసి ఇలా అంది.....మీరు పది నిమిషాలలో చిత్రించిన చిత్రానికి ఇంత విలువ ఉంటుందని అనుకోలేదు. నాకు కూడా చిత్రకళలోని మెళకువలు నేర్పండి. మీలా పది నిమిషాలలో కాక పోయినా....పది రోజులకు ఒక చిత్రాన్నైనా గీయగలను. పికాసో నవ్వుతూ అన్నాడు అమ్మాయీ...! నీకు పది నిమిషాలలో చిత్రాన్ని గీసి ఇచ్చాను. నిజమే. దీని వెనకాల నా 30 సంత్సరాల కఠోర సాధన ఉంది.

నువ్వూ నీ 30 సంవత్సరాల ఈ కళ కోసం త్యాగం చేయగలిగితే నాలా తయారవగలవు.

ఆ యువతి నోటమాట రాక అలాగే చూస్తూ ఉండి పోయింది.

–ఒక టీచర్ చెప్పే 45 నిమిషాల పాఠం వెనుక కూడా అతని జీవితం ఎన్నో సంవత్సరాల కఠిన సాధన ఉంటుంది.

– అలాంటి సాధన చేసిన ఉపాధ్యాయుల పాఠాలు కూడా పికాసో చిత్రాల్లా విలువైనవిగా కనిపిస్తాయి.

## పుత్రుడు ఏడు రకాలుగా జన్మిస్తారు

**1)** పూర్వ జన్మలో తన సొమ్మును దాచమని ఒక వ్యక్తికి ఇచ్చి, అది తీసుకోకుండానే మరణించినవాడు. తాను దాచిన సొమ్ము తీసుకోవడానికి ఆ ఇంట్లో పుత్రుడుగా జన్మిస్తాడు.

**2)** తాను పూర్వ జన్మయందు బాకీపడిన అప్పును చెల్లించుటకు పుత్రుడుగా జన్మిస్తాడు.

**3)** పూర్వ జన్మలోని శత్రుత్వం తీర్చుకోవడానికి ఈ జన్మలో పుత్రునిగా జన్మిస్తాడు.

**4)** పూర్వ జన్మలో తనకు ఒకడు అపకారం చేసాడు. దానికి ప్రతీకారం తీర్చుకోలేదు. ఈ జన్మలో ప్రతీకారం తీర్చుకోవ దానికి అపకారం చేసినవాడికి పుత్రునిగా జన్మిస్తాడు.

**5)** పూర్వ జన్మలో తాను అనుభవించిన సేవ – సుఖములకు బదులు తీర్చడానికి పుత్రునిగా జన్మించి తల్లిదండ్రులను సేవ చేస్తాడు.

**6)** పూర్వ జన్మలో తాను ఏ వ్యక్తి నుండి ఉపకారం పొందుతాడో, ఆ ఉపకారానికి బదులుగా ఉపకారం చేయుటకు పుత్రునిగా జన్మిస్తాడు.

**7)** ఏమీ అని ఆపేక్షించినవాడు కూడా పుత్రునిగా జన్మించి తన విధులను తీరుస్తాడు.

ఇలా పుత్రులుగా జన్మించినవారు కర్మానుసారముగా తమ పనులు పూర్తికాగానే మరణిస్తారు. లేదా దీర్ఘకాలం .జీవించి ఉపకారం చేయడమో, ప్రతీకారం తీర్చుకోవడమో చేస్తారు. కేవలం పుత్రులే కాదు, భార్య – భర్త – సోదరుడు – పని మనిషి– ఆవు – కుక్క మొదలైనవి పశువులు కూడా కర్మరుణం తీర్చుకోవడానికి మనతో ఉంటారు. ఋణము తీరగానే వదిలి వెళ్ళడమో,పరలోకానికి చేరడమో జరుగు తుంది......

## ధర్మసందేహాలు అడగండి! సమాధాలు చెబుతాం!!

కార్డు పై గుండ్రని అక్షరాలతో "యజ్ఞోపవీతం" చిరునామాకు పంపండి.ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు,ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ అన్నదానం చిందంబరశాస్త్రి గారు సమాధాన మిస్తారు. పాఠకులు విరివిగా వినియోగించుకోవచ్చు!

**-సంపాదకులు**

మహా పురుషుల జీవితాలే మనకు జీవితంలో మంచి మార్గం చూపుతాయి.

# అక్షతలు అంటే....

**"అక్షతలు అంటే....** రోకటిపోటుకు విరగని శ్రేష్టమైన బియ్యం. నవగ్రహాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో దాన్యాన్ని దాన వస్తువుగా పేర్కొంటారు. ఆ రకంగా నవగ్రహాల్లో చంద్రుడికి దాన వస్తువు బియ్యం.

**శ్వేతాక్షతలు:** తెల్లనిల ఈ అక్షింతలను పితృకార్యాలలో ఉప యోగిస్తారు. వీటిని నీటితో తడిపి, తర్పణాదులకు కర్తలను ఆశీర్వదించడానికి ఉపయోగిస్తారు.

**హరిద్రాక్షతలు:** అలంకార ప్రియుడైన విష్ణువును అర్చించడానికి వైష్ణవ మత అనుసూయులు పసుపుతో చేసిన అక్షింతలను వాడతారు. స్వర్ణం లక్ష్మీదేవికి ప్రతీక కనుక హరిద్రాక్షతలు లక్ష్మీ పూజలలో, వివాహది శుభకార్యాలలో ప్రత్యేకతను సంతరించు కున్నాయి. కుంకుమాక్షతలు:ఈశ్వరునికి , అమ్మవారికి ఎరుపు అంటే ఇష్టం. కనుక కుంకుమాక్షింతలను శైవ, శాక్లేయులు ఎక్కువగా ఉపయోగిస్తారు.

తలపై వేసే అక్షింతల శక్తిని బ్రహ్మ రంధ్రం గ్రహించి నేరుగా శరీరాంతటికి అంజేసి ఆశీర్వచన ఫలితాలను పొంద గలరు. మానవుడిలోని దైవశక్తిని ఒకరి నుంచి ఒకరికి బదిలీ చేయడానికి మరియు మంత్ర శక్తిని, దేవతారాధన ఫలితాన్ని లేదా పెద్ద ఆశీర్వచన శక్తిని ఇంకొకరికి బదిలీ చేయడానికి జలము మరియు అక్షింతలు వాహకంగా ఉంటాయనేది మనశాస్త్రం చేబుతోంది. మంత్ర పఠనంతో మనస్సు పూర్వకంగా ఆశీర్వచనం చేస్తూ శిరస్సున అక్షింతలు వేసి ఆశీర్వచనం చేయడంతో బ్రహ్మరంధ్రం వాటి శక్తిని నేరుగా గ్రహంచి, శరీరం లోని సహస్త్ర చక్రాలను ఉత్తేజపరుస్తూ శరీర మంతటికి అంది స్తుంది. శరీరంలోని షట్ చక్రాలు బ్రహ్మరంధ్రానికి అనుసంధానమై ఉంటాయి.

శాస్త్రీయంగా చూస్తే, మనిషి దేహం ఓ విద్యుత్ కేంద్రం. విద్యుత్ సరఫరాల్లో హెచ్చుతగ్గులు సాధారణం. ఈ వ్యత్యాసాలు మనిషి మనస్సు మీద, ఆరోగ్యం, మీద ప్రభావాన్ని చూపుతాయి. మనుషుల్లో తమో, రజో, సాత్తియాకాలనే త్రిగుణాలకు కారకము. పెద్దలు వధువరులపై అక్షతలు చల్లి ఆశీర్వదించే సమయంలో, దేహంలోని విద్యుత్తులో కొంతభాగం ఈ అక్షతలను తాకుతాయి. ఈ కారణంగా అక్షతల ద్వారా పెద్దలలో ఉండే సాత్విక గుణం పిన్నలకు లభిస్తుందనేది మన నమ్మకం. పెద్దలు, విద్వాంసులు, గురువులు, తల్లిదండ్రులు, అత్తమామలు వివాహ సమయంలో శుభకార్యాలలో మనకు అక్షతలు వేసి శిరస్సును తాకి ఆశీర్వ దించడంలోని ఆంతర్యం, పరమార్ధం ఇదే....!

ఆయుర్వేదం ప్రకారం చర్మ సంబంధ రోగాల్ని అడ్డు కునే శక్తి పసుసు కుంకుమకుంది, అక్షతలు వేసే వారికి ఎలాంటి రోగ సమస్యలున్నా, పుచ్చుకొనే వాళ్ళకి అవి సోకకుండా ఈ పసుపు కుంకుమలు నివారిస్తాయట. అంతే కాక పసుపు కుంకుమలు శుభానికి సంకేతాలు, కూడా.ఆధ్యాత్మికంగా చెప్పాలంటే, జీవుడికి సంకేతం బియ్యం.

వివాహ శుభకార్యంలో జీలకర్ర, బెల్లం పెట్ట వేళ, మంగల్యధారణ వేళ వధువరులపై ఆహుతులు అక్షతలు చల్లి ఆశీర్వదించడం మన హిందూ సంప్రదాయం. వివాహ శుభ కార్యాల్లోనే కాదు, ప్రతి శుభకార్యంలోనూ పెద్దలు, పిన్నలకు అక్షతలు వేసి **'దీర్ఘాయుష్మాన్ భవ' చిరంజీవిభవ. సంతాన ప్రాప్తిరస్తు, ఆరోగ్య ప్రాప్తిరస్తు ,సుఖజీవన ప్రాప్తిరస్తు** అంటూ ఆశీర్వదిస్తుంటారు.

వివాహంలో తలంబ్రాలలో వధూవరులు దోసిలితో పోసిన **తలంబ్రాలకు మంత్రోక్తంగా......**

**ప్రజమే కామ సమృద్యాతాం**
**పశవోమే కామ సమృద్యాతాం**
**యజ్ఞోమే కామ సమృద్యాతాం**
**శ్రీయామే కామ సమృద్యాతాం**

అంటూ గృహస్తుల జీవితంలో వారు ఎలాంటి మనోవాంచు లను కోరుతున్నారో జీవితంలో వారికి ఎలాంటి కోరికల సిద్ధి ద్వార సుఖ జీవనం గడుపుతారో మంత్రోక్తంగా చెబుతూ వధూవరులు ఒకరి శిరసుపై మరొకరు తలంబ్రాలు పోసుకోవ టం అనాదిగా వస్తున్న సంప్రదాయం. దీంతో గృహస్థ జీవితం లో తమ ఇష్ట కోరికలు తీరి వారిమధ్య అన్యోనత పెరుగుతుంది. అంతే కాకుండా వివాహంలో తలంబ్రాలు ఘట్టం వధూవరుల్లో ఎంతో ఉత్సాహాన్ని ఆనందాన్ని నింపుతుంది. వారిలో అను రాగాన్ని పెంచుతుంది. ఇదే మన పూర్వీ మహర్షుల మన సనాతన ధర్మ గొప్పతనం ప్రతి సంప్రదాయంలో ఒక గొప్ప విలువైన సైన్స్ సూత్రాలను కూడా ఇమిడ్చి ఉంచారు. అదే మన సంస్కృతి మహత్యం....

**ఒక మనిషి నీటి వాడకం, డబ్బు వాడకం బట్టే అతను ఎలాంటివాడో చెప్పవచ్చు.**

# మధుమేహానికి బానిసలు కానక్కరలేదు, ఆరోగ్యాన్ని కాపాడుకోండి!

**ఆరోగ్య యజ్ఞం**

*గత సంచిక తరువాయి...*

అందుకే మన ఆరోగ్యాన్ని మేలైన ఆహారం ద్వారా మనమేట్టు బిగించి సాధించుకోవాలి.

పోలిష్ చేయని సిరిధాన్యాలు మనకు శక్తిని ప్రసాదిస్తాయి.

పోలిష్ చేయని సిరి ధాన్యాల ద్వారా మనకు ఆరోగ్యమూ సిద్ధిస్తుంది. రోగాలను దూరం పెట్టగలుగుతాం, అన్ని విధాలా మన బలాన్ని పెంచుకోగలుగుతాం.

అతి సామాన్యంగా ఈనాటి ఆహార వ్యవహారాల వల్ల వచ్చేది 'డయాబెటిస్/చక్కెర/ మధుమేహం వ్యాధి'. ఇది ఒక చేదు 'ఆరంభం' మాత్రమే. క్రమంగా మన నేత్రాలు, మూత్రపిండాలు, ఎముకలు, రక్త పీడనం(బి.పి), పునరుత్పత్తి మండలం, హృదయ ఆరోగ్యం-అన్నింటిపై దీని ప్రభావం ఉంటుంది. పలు రోగాలకు కారణమౌతుంది.

'మన ఆహారం నుండి మన రక్తంలోకి వచ్చే గ్లూకోజు యొక్క నియంత్రణే మన ఆరోగ్యాన్ని నియంత్రిస్తుంది' సిరిధాన్యాలే సమర్ధవంతంగా, సరైన ఫైబర్ కలిగి, మన రక్తంలోని గ్లూకోజు నియంత్రణచేయగలవు.

అతి తక్కువ ఫైబర్ లేదా, పూర్తిగా ఫైబర్ (పీచు పదార్ధం) లేని మైదా, వరి అన్నం, ఈనాటి గోధుమలూ మన ఆరోగ్యానికి దోహదం చేయవు.

సిరిధాన్యాలలో పీచుపదార్ధం లేదా ఫైబర్ధాన్యపుగింజ కేంద్రం నుండి బయటి వరకూ, పిండిపదార్ధంలో పొరలు పొరలుగా అంతర్లీనమై ఉండటం వల్ల మనకు ఆరోగ్యం చేకూర్చటంలో పూర్తి దోహదం చేస్తాయి. ఇది తెలుసుకుంటే మన ఆరోగ్యాలు కాపాడుకోవటంలో సులువు తెలిసినట్లే. చక్కెర వ్యాధి,అధిర రక్తపోటు, మోకాళ్ళనొప్పులూ, ఊబకాయం, రక్తంలో పెరిగే ట్రైగ్లిసెరైడ్స్, వీర్యకణాలూ, చర్మవ్యాధులూ -ఎటువంటి వ్యాధులు ఉన్నా, సిరిధాన్యాల సరైన పోషణ ద్వారా ఆరోగ్యం వైపు మీరు ప్రయాణిస్తారు.

పోలిష్ చేయని సిరిధాన్యాల వాడకం ద్వారా ఎముక మజ్జను ఉత్తేజపరచటం, రక్త శుద్ధి, థైరాయిడ్, కాలేయం, క్లోమ గ్రంధుల మెరుగుపాటు, స్త్రీలలో ఆశించే పిసిఒడి, ఇతర పునరుత్పత్తి మండల సమస్యలు. మెదడు, జీర్ణమండల వ్యాధులూ మొదలైన కష్టాలన్నీ తీర్చుకోవచ్చు.

వీటితో అన్నం వండుకోవచ్చు, రొట్టెలు చేసుకోవచ్చు, ఉప్మా, పొంగల్, ఇడ్లీ, దోస, బిరియాని, బిసిబేళ్లబాత్ కూడా చేసుకోవచ్చు. సిరి ధాన్యాలతో పాటు కొన్ని రకాల ఆకుల కషాయాలను సేవించటం ద్వారా క్యాన్సర్ వంటి పెద్ద రోగాల బారిన పడకుండా సంపూర్ణమైన ఆరోగ్యాన్నిపెంది దైనందిన జీవనం గడపడం సాధ్యమని డాక్టర్ ఖాదర్ తెలియచేశారు. ఎంతోమంది తిరిగి తమ జీవితాలను పునరుద్ధరించుకుంటున్నారు.

**ఇది కె.సి.ఆర్ భగవద్భక్తికి నిదర్శనం**



2002లోజనవరి 21వతేదీ నుండి 25వ తేదీ దాకా తెలంగాణ ముఖ్యమంత్రి కె.సి.ఆర్.మహారుద్ర సహిత చండీ యజ్ఞం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి ప్రారంభించారు

**ఇదండి మన చంద్రబాబుగారి నిర్వాకం**



రెగ్యులర్ **చిన్నారుల పేజి**

# విష్ణుచిత్తుని అతిథి సేవ

**శ్రీ కృష్ణదేవరాయ కృత ఆముక్తమాల్యదలోని కథ**



అది కలియుగం ప్రారంభమైన 46 వ సంవత్సర (శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి పరిశోదన ప్రకారం సుమారు 5000 యేళ్ళ క్రితం). పాండ్యదేశంలో శ్రీ వల్లి పుత్తూరు అనే భవ్యనగరం ఉండేది. ఆ నగరం మింటినంటే మేడలతో హంసల క్రీంకారాలు ధ్వనించే కొలనులతో బాతులకు ఆశ్రయమైన కాలువలతో ఉద్యావనాలతో మామిడి పనస అరటి మొదలైన తోటలతో అతి రమణీయంగా ఉండేది. నాలుగు వర్ణస్థులు సుఖ శాంతులతో ఉండేవారు. ఆ ఊరి స్త్రీలు మేనికి పసుపు పూసుకుని చెరువులో స్నానమాడి ఆ ఊరి దేవుడైన శ్రీ మన్నారు కృష్ణస్వామి అభిషేకానికై బిందెలలో నీళ్ళు తీసుకొని పూజకు కలువలు కోసుకొనిపోయేవారు. గ్రంథాలను ప్రబంధాలను చదువుకుంటూ కాలక్షేపం చేసేవారు.

ఆ ఊరి ప్రజలు అతిథి కనబడగానే సాష్టాంగనమస్కారం చేసేవారు. స్వాగతం చెప్పి అతిథికి అర్ఘ్యపాద్యాదులిచ్చి సేద తీర్చేవారు. టెంకాయ ఆకుల చాపపై కూర్చోబెట్టి విశాలమైన అరటి ఆకు పఱచి భోజనం పెట్టేవారు. రాజనవు వరి అన్నం పప్పు నెయ్యి ఎన్నోరకాల కూరలు పాలు పెరుగు ఇచ్చేవారు. అతిథి తృప్తిగా భుజించిన తరువాత తాంబూలమిచ్చి పాదసేవ చేసేవారు. **"అతిథి వెళ్ళి వస్తాను"** అనగానే శక్తికొలది అతని సత్కరించి కొంత దూరం అతనితో నడచి అతనిని సాగనంపేవారు. సేవ చేయటానికి అంత కొంచం అవకాశం దొరికిందని విచారిస్తూ తిరిగి వచ్చేవారు. ఈ విధముగా అతి శ్రద్ధతో ప్రతిదినమూ అతిథి అభ్యాగతుల సేవ చేసేవారు ఆ ఊళ్ళోని గృహస్థులు.


అలాంటి ఉన్నత జీవనం సాగిస్తున్న శ్రీవల్లిపుత్తూరు ప్రజల మధ్యలో గరుత్మంతుడి అంశతో భట్టనాధుడనే భాగవతోత్తముడు జన్మించాడు. అతడి సమవర్తి స్థితప్రజ్ఞుడు. కష్టసుఖాలను లెక్కించేవాడు కాదు. భట్టనాధుడు నిత్యం తులసిమాలలు చెంగల్వదండలు కట్టి మన్నారు కృష్ణస్వామికి సమర్పించేవాడు. దేవాలయంలోఉన్న వటపత్రశాయిని సేవించడం అతని నిత్యకృత్యమ్. ఏమి విద్యలూ అభ్యసించకపోయినా జ్ఞానం వైరాగ్యం కలిగి ఉండేవాడు. ఎల్లప్పుడూ విష్ణువునే ధ్యానిస్తూ ఉండేవాడు. అతని నిష్కల్మష భక్తికి మెచ్చి శ్రీ హరి అతని హృదయంలో ఎల్లప్పుడూ నివసించేవాడు. అందుకనే భట్టనాధునికి విష్ణుచిత్తుడనే సార్ధకనామధేయం వచ్చింది.

